జనవరిలో జరిగే ఓసీల సింహ గర్జన విజయవంతం చేయాలి




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

అయినవోలు మల్లికార్జున స్వామి
జాతరను విజయవంతం చేయాలి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 358 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 21 డిసెంబర్ 2025


## హైదరాబాద్ చేరుకున్న ఉపరాష్ట్రపతి



**హైదరాబాద్,డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హైదరాబాద్‌లో పర్యటిస్తున్నారు. ద్రౌపది ముర్ము ఇప్పటికే నగరానికి రాగా.. శనివారం సీపీ రాధాకృష్ణన్ చేరుకున్నారు. మధ్యాహ్న సమయంలో శంషాబాద్ విమానాశ్రయానికి ఆయన చేరుకోగా.. మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు ఘనస్వాగతం పలికారు. నేడు జరిగే పబ్లిక్ మిగతా2లో...



## పశ్చిమబెంగాల్లో మహా జంగిల్ రాజ్

### చొరబాటుదారులకు అండగా మమత

### విరుచుకు పడ్డ ప్రధాని మోడీ

**కోల్‌కతా, 20 (పిసిడబ్ల్యూ న్యూస్):**తృణమూల్ కాంగ్రెస్ సారథ్యంలోని పశ్చిమబెంగాల్ ప్రభుత్వంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చొరబాటుదారులను కాపాడుకునేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని, బెంగాల్‌లో చొరబాటుదారులకు టీఎంసీ ప్రాపకం లభిస్తోందని విమర్శించారు. తహెర్‌పూర్‌లో శనివారం మిగతా2లో...

# ప్రేమించే గుణాన్ని పంచిన ఏసు ప్రభువు

### ఎల్బీనగర్ క్రిస్మస్ వేడుకల్లో సిఎం రేవంత్

### ఆజ్మీర్ దర్గాకు సిఎం ఛాదర్ సమర్పణ

**హైదరాబాద్,డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి జరుపుకునే పండుగగా క్రిస్మస్.. ద్వేషించే వారికి కూడా ప్రేమించే గుణాన్ని ఏసు ప్రభువు మానవాళికి స్ఫూర్తిగా అందించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా డిసెంబర్ ఒక మిరాకిల్ మంత్‌గా మారిందని వ్యాఖ్యానించారు. రాజకీయంగా మిగతా2లో...



# ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు డౌటే...



### కెసిఆర్ ఫీల్డ్‌లోకి రాకున్న అద్భుత ఫలితాలు

### తాండూరు నియోజకవర్గ సర్పంచ్‌లతో కెటిఆర్

**హైదరాబాద్,డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రస్తుత పంచాయితీ ఫలితాలు చూశాక, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు పెడతారని అనుకోవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాలు చూసి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెడతారని అనుకోవడం లేదు.. పంచాయతీ ఎన్నికల ఫలితాల విషయంలో రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో ఐదు నిమిషాలకే మాట మార్చారు అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కేసీఆర్ కాలు బయట పెట్టకపోయినా గులాబీ సైనికులు అద్భుతంగా పోరాడారు, ప్రభుత్వం భయపడే పరిస్థితి వచ్చింది అని కేటీఆర్ అన్నారు. తమకు ఉన్న హక్కులు, నిధులు, విధుల గురించి కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు తెలుసుకోవాలని కేటీఆర్ సూచించారు. రాజ్యాంగం ప్రకారం ఐదంచెల్లో ప్రభుత్వాలు ఉన్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీలకు ఇచ్చే నిధులు సొంత ఆస్తులు, డబ్బులు కావని పేర్కొన్నారు. కమిషన్ ద్వారా జనాభా ప్రాతిపదికన నిధులు ఇస్తారని మిగతా2లో...

# ఉపాధిలో గాంధీ పేరు తొలగించడం దారుణం

### - కేంద్రం తీరుపై మండిపడ్డ సోనియా



**న్యూఢిల్లీ,డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చడంపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఈ పథకాన్ని నీరుగార్చేందుకు మోదీ ప్రభుత్వం దశాబ్దకాలంగా అనేక ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. ఇటీవల ఈ చట్టంలో ఏకపక్షంగా మార్పులు చేయడంతోపాటు దేశంలో కోట్లాదిమంది రైతులు, కార్మికులు, భూమిలేని వారి ప్రయోజనాలపై కేంద్ర ప్రభుత్వం దాడి చేసిందని మండిపడ్డారు. ఈ మేరకు సోనియా మిగతా2లో...




## విశాఖలో వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ

# ఉద్యోగ నియామకాల్లో జాప్యం తగదు

### జాబ్ క్యాలెండర్ ఉండాల్సిందే

### లేకుంటే యువత భవిష్యత్ దెబ్బతింటుంది

### తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశ పరిపాలనా వ్యవస్థకు వెన్నెముకలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. న్యాయమైన, పారదర్శక నియామకాల ద్వారానే ప్రజాసేవలో ప్రతిభకు స్థానం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఏర్పాటు చేసిన 26వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ల మిగతా2లో...

## కెసిఆర్ అధ్యక్షతన నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ

### నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చ

### ఇదే అంశంపై ఉద్యమ కార్యాచరణకు బిఆర్ఎస్ సిద్ధం

### మీడియాతో మాట్లాడి వివరాలు వెల్లడించనున్న కెసిఆర్



**హైదరాబాద్, 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గం భేటీ కానుంది. పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నేతలు సమావేశం కానున్నారు. ఇందులో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు. నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టుల మిగతా2లో...

# ఆఫర్ల పేరుతో సైబర్ నేరాలు

### అప్రమత్తంగా ఉండాల్సిందే

### ప్రజలను హెచ్చరించిన సిపి సజ్జన్నార్




**హైదరాబాద్,డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏపీకే ఫైల్స్, ఓటీపీ, బ్యాంక్ ట్రాన్సిషన్ పై అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'బయట రాష్ట్రాల్లో ఉండి నిందితులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. వేరొక స్టేట్స్ లో ఉన్న నిందితుల్ని గుర్తించడం, డబ్బును రికవరీ చేయడం కష్టంగా మారింది. మిగతా2లో...

# పంచాయితీ ఎన్నికలపై కాంగ్రెస్ పోస్ట్‌మార్టమ్

**హైదరాబాద్,డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అధిష్ఠానం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించింది. సీఎం రేవంత్‌రెడ్డి , టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై చర్చించారు. ఇటీవలి ఫలితాలపై పోస్ట్మార్టమ్ నిర్వహించారు. రెబల్స్‌ను సమన్వయం చేయలేని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులపై రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్ గౌడ్ అసహనం మిగతా2లో...

### 16 మంది ఎమ్మెల్యేల పనితీరుపై ఆగ్రహం



# పశ్చిమబెంగాల్లో మహా జంగిల్ రాజ్

(మొదటి పేజీ తరువాయి)

నాడు జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఫోనులో ప్రధాని మాట్లాడుతూ, పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ 'మహా జంగిల్ రాజ్'కు బీజేపీ చరమగీతం పాడుతుందని చెప్పారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం, బుజ్జగింపు రాజకీయాలు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని ఆరోపించారు. 'వాళ్లు బీజేపీని ఎంత గట్టిగానైనా వ్యతిరేకించనీయండి. కానీ పశ్చిమబెంగాల్ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నారో నాకయితే అర్థం కావడం లేదు. మీరు మోదీని వ్యతిరేకించండి, కానీ ప్రజల సంతోషాన్ని అడ్డుకోకండి. ప్రజల హక్కులను కాలరాయకండి. వారి కలలను చెల్లాచెదురు చేసే పాపానికి ఒడికట్టకండి. బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వమని పశ్చిమబెంగాల్ ప్రజలకు ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాను' అని మోదీ విజ్ఞప్తి చేశారు. కాగా, వాతావరణ ప్రతికూలత కారణంగా మోదీ హెలికాప్టర్ తహెర్‌పూర్‌లో దిగలేకపోయింది. దీంతో ఆయన కోల్‌కతా విమానాశ్రయానికి తిరిగి వెళ్లిపోయారు. పశ్చిమబెంగాల్‌లోని నదియా జిల్లా రణఘాట్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. వీటిలో రూ.3,200 కోట్లతో నిర్మించనున్న రెండు జాతీయ రహదారి ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు కోల్‌కతాను సిలిగురితో అనుసంధానిస్తూ సుమారు రెండు గంటల ప్రయాణ సమయం ఆదా చేస్తాయని పీఎంఓ తెలిపింది. ఈ ప్రాజెక్టులతో ఆర్థిక కార్యకలాపాలు విస్తృతం కావడంతో పాటు పర్యాటకం కూడా పెరుగుతుందని పేర్కొంది.

# ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు డౌటే...

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. బీఆర్ఎస్ హయాంలో ఫైనాన్స్ కమిషన్ ద్వారా రూపాయి వస్తే.. మరో రూపాయి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. గ్రామ పంచాయతీలకు పథకాలను ఆపే శక్తి ఎవరికీ లేదని స్పష్టం చేశారు. తాండూర్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టే దమ్ము లేదని కేటీఆర్ విమర్శించారు. మాకే నిధులు ఇవ్వడం లేదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే డైరెక్ట్‌గా చెప్పిండని గుర్తుచేశారు. నిధులు ఇవ్వాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే వరల్డ్ బ్యాంకుకు లేఖ రాసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న చోట అభివృద్ధి అనేది ఉండదని అన్నారు. కేసీఆర్ హయాంలో డంపింగ్ యార్డ్‌లు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేశారని తెలిపారు. దీనివల్ల 21 జాతీయ పంచాయతీ అవార్డులను తెలంగాణ సాధించిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలు గెలవడం సులభం.. కానీ పంచాయతీ ఎన్నికల్లో గెలవడమే కష్టమని కేటీఆర్ తెలిపారు. ఈ రెండేళ్లు మనకు కష్టంగా ఉంటుందని కొత్తగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో అన్నారు. రేవంత్ సర్కార్ అన్ని వర్గాలను మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. షాపుల యూరియా ఇవ్వనోడు.. యాప్‌ల యూరియా ఇస్తాడంట అని ఎద్దేవా చేశారు. 2014 నాటికి తెలంగాణ అప్పు రూ.72 వేల కోట్లుగా ఉందని తెలిపారు. 2023 నాటికి తెలంగాణ అప్పు రూ.మూడున్నర లక్షల కోట్లు అయ్యిందని అన్నారు. అంటే.. బీఆర్ఎస్ హయాంలో రూ.2.80 లక్షల కోట్ల అప్పు చేశారని వివరించారు. అంటే కేసీఆర్ చేసిన మొత్తం అప్పు రూ.2.80 లక్షల కోట్లే అని తెలిపారు. అదే రేవంత్ రెడ్డి అప్పు తెచ్చి ఏంచేసిండో చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయని కేటీఆర్ తెలిపారు. తాండూరులో ఉండే 36 వార్డుల్లో ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటి నుంచే కార్యాచరణ చేపట్టాలని అన్నారు. తాండూరు నియోజకవర్గం నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వారిని సన్మానించారు. కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ ప్రోగ్రెస్ ఉండదు.. రెండేళ్లు మనకు కష్టాలు తప్పవు అని సెటైర్లు వేశారు. అయితే, కారు గుర్తు ఉండి, కేసీఆర్ గుర్తుకు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి అని కేటీఆర్ తెలిపారు. రెండేళ్లు బీఆర్ఎస్ కు పరీక్ష కాలం.. కాంగ్రెస్ వాళ్లు ఏమైనా అంటే తలదించుకుని వెళ్లండి, రెండు అడుగులు వెనక్కు వెళ్లండి అని సూచించారు. పంచాయతీలకు డబ్బులు కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వస్తాయి, ఎవరి ప్రమేయం ఉండదన్నారు. బీఆర్ఎస్ సర్పంచులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వమని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే అంటున్నారు.. ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు ఇలా అన్నింటి జాబితా పంచాయతీల్లో పెట్టాల్సిందే.. సర్పంచులు, పంచాయతీల చేతిలోనే ఉంటుంది.. నిధులు రావడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెప్తున్నారు.. కాంగ్రెస్ చేతిలో మోసపోని వారంటూ ఎవరూ లేరు, అందరూ బాధపడుతున్నారు.. జనవరి, ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు వస్తాయని అంటున్నారు.. ఇప్పటి నుంచే సిద్ధం కావాలి.. గ్రామీణ ప్రాంతాల వారికి మున్సిపల్ ఎన్నికల బాధ్యతలు అప్పగించండి అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.

# కెసిఆర్ అధ్యక్షతన నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అంశంపై పోరుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఈ సమావేశంలో వీటిపై కేసీఆర్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు సమాచారం. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన సమావేశాలు, పార్టీ నేతలతో సమావేశాలను కూడా కేసీఆర్ అక్కడి నుంచే నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ రెండేళ్లలో కేసీఆర్ ప్రజలకు కనిపించింది చాలా అరుదనే చెప్పుకోవాలి. అయితే తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌కు బీఆర్ఎస్ అధినేత రానున్నారు. కేసీఆర్ అధ్యక్షతన రేపు మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం జరగనుంది. నదీ జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై కేసీఆర్ సమరశంఖం పూరించనున్నారు. తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం మరో ప్రజా ఉద్యమంపై మాజీ సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశం తర్వాత కేసీఆర్ మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో 45 టీఎంసీలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందనేది బీఆర్ఎస్ వాదన. నదుల అనుసంధానం పేరుతో ఏపీ జలదోపిడీకి కేంద్రం సహకరిస్తోందని ఆ పార్టీ ఆరోపిస్తోంది. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా నోరు మెదపటం లేదని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి. కాంగ్రెస్, బీజేపీలను తెలంగాణ సమాజం ముందు దోషిగా నిలబెడతామని బీఆర్ఎస్ చెబుతోంది. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ ప్రక్షాళనలపైనా కేసీఆర్ దృష్టి సారించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కేసీఆర్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా.. చాలా రోజుల తర్వాత తమ అధినేత తెలంగాణ భవన్‌కు రానుండటంతో పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

**ప్రభాకర్ రావుపై విచారణ వేగవంతం**

**ఆధారాలు రాబట్టే యత్నాల్లో అధికారులు**




**హైదరాబాద్,డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ వేగం పెంచింది. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తాజాగా కొత్త ప్రత్యేక దర్యాప్తు బృందం ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌లో 9 మంది అధికారులు ఉన్నారు. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు శనివారం నుంచి కీలక విచారణను ప్రారంభించారు. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరో వారం రోజుల పాటు సుప్రీం కోర్టు పొడిగించింది. ఇందులో భాగంగా ప్రభాకర్ రావును పోలీసులు మళ్లీ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారణ చేపట్టనున్నారు. వారం రోజుల విచారణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కీలక నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన కీలక ఆధారాలు, మరికొందరి పాత్రపై స్పష్టత వచ్చే అవకాశం ఉండటంతో రాజకీయ, పరిపాలనా వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ పీఎస్‌లో ప్రస్తుతం ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసును సమగ్రంగా పరిశీలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సిట్‌ను నియమించగా.. ఆ బృందంతో శుక్రవారం హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేసు పురోగతి, విచారణ విధానం, సాంకేతిక అంశాలు, ఆధారాల సేకరణ వంటి పలు కీలక విషయాలపై సిట్ అధికారులకు సీపీ స్పష్టమైన దిశానిర్దేశర చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం ఉదయం నుంచే పలువురు సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని విచారణ ప్రారంభించారు. అధికారులు ఈ వారం రోజుల పాటు ప్రభాకర్ రావును నిరంతరంగా ప్రశ్నించనున్నారు. సిట్ విచారణను సమర్థవంతంగా నిర్వహించేందుకు బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక రూమ్‌ను కేటాయించారు. అక్కడే కస్టోడియల్ విచారణ జరగనుంది. ప్రభాకర్ రావును ఈ నెల 25వ తేదీ వరకు కస్టడీలో ఉంచి విచారించేందుకు సుప్రీంకోర్టు అనుమతి లభించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ కేసులో అరెస్టయిన ఇతర నిందితులను కూడా సిట్ అధికారులు పిలిపించి, ప్రభాకర్ రావు ఎదుటే ప్రశ్నిస్తున్నారు. గతంలో వారు ఇచ్చిన స్టేట్‌మెంట్లు, సాంకేతిక ఆధారాలు, డేటా విశ్లేషణ ఆధారంగా ప్రభాకర్ రావును సమగ్రంగా విచారిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా భావిస్తున్న ప్రణీత్ రావుతో కలిపి కూడా ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించనున్నారు. వీరిద్దరి మధ్య జరిగిన సంభాషణలు, ఆదేశాలు, అమలైన విధానం, రాజకీయ నేతలు, ఇతరుల ఫోన్ల ట్యాపింగ్ అంశాలపై స్పష్టత కోసం అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# పంచాయితీ ఎన్నికలపై కాంగ్రెస్ పోస్ట్‌మార్టమ్

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో సరిగా పనిచేయని 16 మంది ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నల్లగొండలో ఎమ్మెల్యేల్లో సమన్వయ లోపం కనిపించిందని భావించారు. రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడాన్ని తప్పుబట్టారు. పార్టీకి తీరని నష్టం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. వైఖరి మార్చుకుని పార్టీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలని ఆదేశించారు. తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది.

మొదటి, రెండో విడతల్లో సుమారు 56 శాతం స్థానాలను గెలిచిన పార్టీ మూడో విడతలోనూ అదే ఆధిక్యాన్ని కొనసాగించింది. 31 జిల్లాల్లోని 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు మూడు విడతల్లో ఎన్నికలు జరిగాయి.

ఇందులో 7,010 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది.

3,502 స్థానాల్లో భారాస గెలుపొందింది. భాజపా 688 స్థానాలు పొందగా... ఇతరులు 1,505 స్థానాల్లో గెలిచారు.

అయితే తమకు పట్టున్న కొన్ని చోట్ల స్థానాలను కోల్పోవడంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా ఉంది. ఈక్రమంలోనే దానికి బాధ్యులైన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ బాధ్యులతో సమావేశం నిర్వహించింది.

# ఉపాధిలో గాంధీ పేరు తొలగించడం దారుణం

(మొదటి పేజీ తరువాయి)

గాంధీ ఓ వీడియో మెసేజ్ రిలీజ్ చేశారు. సరిగ్గా 20 ఏళ్ల క్రితం మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకాన్ని పార్లమెంటు ఏకాభిప్రాయంతో ఆమోదించిన విషయాన్ని సోనియా గాంధీ గుర్తుచేశారు. అదో విప్లవాత్మకమైన అడుగు అని.. అత్యంత పేదలు, అణగారినవారి జీవితాలకు ఆ పథకం ఉపాధి మార్గంగా నిలిచిందన్నారు. వలసలు ఆగిపోవడమే కాకుండా, ఉపాధికి హామీ దక్కిందన్నారు. మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు అనుగుణంగా తీసుకొచ్చిన ఆ పథకాన్ని మోదీ ప్రభుత్వం అణచివేసిందని ఆరోపించారు. గడిచిన 11 ఏళ్లుగా గ్రామీణ పేదల ప్రయోజనాలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం.. మహాత్ముడి పేరును తొలగించడమేగాక పథకం స్వరూపాన్నే మార్చిందని సోనియాగాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎలాంటి చర్చ లేకుండా, ఎవరినీ సంప్రదించకుండా, విపక్షాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా చట్టాన్ని మార్చివేయడం దారుణమని అన్నారు. దీనికి వ్యతిరేకంగా పోరాడేందుకు లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

# విశాఖలో వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ

**విశాఖపట్నం,డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత మాజీ ప్రధాని, దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ విశాఖపట్నంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ భాజపా అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. వాజ్‌పేయ్ దార్శనికతను కొనియాడారు.

# ఆఫర్ల పేరుతో సైబర్ నేరాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సైబర్ మోసాల కారణంగా హైదరాబాద్ ప్రజలు రోజుకు కోటి రూపాయలు నష్టపోతున్నారు. అలానే సైబర్ నేరగాళ్లు రెండు విధాలుగా నేరాలకు పాల్పడుతున్నారు. ఒకటి పెట్టుబడి పేరుతో మోసం చేస్తున్నారు.... రెండోవది డిజిటల్ అరెస్ట్ తో మోసం చేస్తున్నారని హెచ్చరించారు. డిజిటల్ అరెస్ట్ తో ఎక్కువగా వృద్ధులు, రిటైర్డ్ ఉద్యోగులు మోసపోతున్నారు. ప్రజలు సైబర్ కేటుగాళ్లు, వాళ్ల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఏమైనా అనుమానాస్పద కాల్స్ వస్తే 1930 కి లేదా 100 కి కాల్ చేయాలన్నారు. రాబోయే పండుగలు సంక్రాంతి, క్రిస్మస్ సందర్భంగా సైబర్ నేరగాళ్లు ఆఫర్ల పేరుతో మోసాలకు పాల్పడే అవకాశం ఉంది. ఇక మధుర నగర్‌లో ట్రాఫిక్ సమస్యల నివారణకు త్వరలో చర్యలు కూడా తీసుకుంటాం. మధుర నగర్ పోలీస్ స్టేషన్ ను త్వరలోనే ప్రజలకి అనువుగా అందుబాటులో ఉండే ప్రాంతంలో ఏర్పాటు చేస్తాం' అని సజ్జనార్ వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు పై కూడా సజ్జనార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో సిట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ జరుగుతుందని, త్వరలో అన్ని వివరాలు తెలియజేస్తామని సజ్జనార్ వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో అన్ని వివరాలు సేకరిస్తున్నామన్నారు. దీనికి సంబంధించి సిట్ కార్యాలయం విషయంలో ఆలోచన చేస్తున్నామని, ప్రస్తుతం జూబ్లీహిల్స్ పీఎస్ లోనే ఫోన్ ట్యాపింగ్ సంబంధించి విచారణ సాగుతుందని తెలిపారు. మరోవైపు ఐ బొమ్మ రవి కేసు గురించి అడిషనల్ సీపీ శ్రీనివాస్ పలు విషయాలను వెల్లడించారు. 'ఐ బొమ్మ రవి విచారణ జరుగుతుంది. సమాధానాలు చేప్పడంలేదని బయట ఊహాగానాలు వస్తున్నాయి. మా స్టైల్ లో మేము విచారణ చేస్తున్నాము. అతని నుండి సమాధానాలు రాబడుతున్నాం' అని ఆయన వెల్లడించారు.

# ప్రేమించే గుణాన్ని పంచిన ఏసు ప్రభువు

(మొదటి పేజీ తరువాయి)

భారీ మూల్యం చెల్లించి, ఆంధ్రప్రదేశ్‌లో పార్టీకి నష్టం జరిగినప్పటికీ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే, గతంలో సోనియా గాంధీ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌ను తీసుకొచ్చి పేదలకు భరోసా కల్పించారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈరోజు తెలంగాణలో తమ ప్రభుత్వం పేదలకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. అలాగే, విద్య, వైద్యం లాంటి కీలక సేవలను ప్రభుత్వంతో సమానంగా క్రిస్టియన్ మిషనరీలు కూడా పేదలకు అందిస్తూ, సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ముఖ్యమంత్రి ప్రశంసించారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, సేవ, త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుంది.. ఆ విలువలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇదిలావుంటే అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాదర్ సమర్పించారు. ఈ క్రాయక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఫహీం ఖురేషీ, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మైనారిటీ నేతలు హాజరయ్యారు..

# ఉద్యోగ నియామకాల్లో జాప్యం తగదు

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పరీక్షలకు వార్షిక జాబ్ క్యాలెండర్ తప్పనిసరని అన్నారు. ఉద్యోగ నియామకాల జాప్యం యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని.. ముందస్తు ప్రణాళికతోనే వారిలో విశ్వాసం పెరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ పీఎస్సీ విజయవంతంగా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తోందని చెప్తూ కమిషన్ ఛైర్మన్, సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందించారు. పారదర్శకతే పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ప్రాణమని.. ప్రశ్నాపత్రాల తయారీ నుంచి తుది ఎంపిక వరకూ ప్రతి దశ స్పష్టంగా ఉండాలన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజ్‌లు ప్రజాసేవ విలువలకు విరుద్ధమని.. వాటిని కట్టడి చేసేందుకు ఆధునిక భద్రతా వ్యవస్థలు, నైతిక శిక్షణ అవసరమని సూచించారు. రిజర్వేషన్లు సంఖ్యలకే కాదని, వాస్తవిక ఫలితాలు ఇవ్వాలంటూ డిప్యూటీ సీఎం భట్టి చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం హాజరయ్యారు.

# హైదరాబాద్ చేరుకున్న ఉపరాష్ట్రపతి

(మొదటి పేజీ తరువాయి)

సర్వీస్ కమిషనర్ల ముగింపు సదస్సులో ఉప రాష్ట్రపతి పాల్గొనున్నారు. మరోవైపు శీతాకాల విడిది కోసం వచ్చిన రాష్ట్రపతి.. రామోజీ ఫిల్మ్‌సిటీలో జరిగిన పబ్లిక్ సర్వీస్ కమిషన్(పీఎస్సీ) ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈరోజు గచ్చిబౌలిలో బ్రహ్మ కుమారిస్ శాంతి సరోవర్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క రాష్ట్రపతి ముర్ముకి ఘనస్వాగతం పలికారు. బ్రహ్మ కుమారిస్ 21వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మొక్కలు నాటారు. కాగా, రెండ్రోజుల పర్యటన సందర్భంగా నేడు హైదరాబాద్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతి.. నేరుగా రామోజీ ఫిల్మ్ సిటీకి వెళ్లనున్నారు. అక్కడ నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఛైర్‌పర్సన్ల సమావేశ ముగింపు సెషన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొనున్నారు. ఈ కార్యక్రమం రాజ్‌భవన్‌కి వెళ్లి రాత్రికి అక్కడే బస చేయనున్నారు. ఆదివారం ఉదయం శ్రీ రామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కన్హా శాంతి వనంలో నిర్వహించే వరల్డ్ మెడిటేషన్ డే కార్యక్రమానికి ఆయన హాజరవుతారు. అనంతరం ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నేరుగా ఢిల్లీకి బయలుదేరుతారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పర్యటనల నేపథ్యంలో తెలంగాణ, హైదరాబాద్ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# జనవరిలో జరిగే ఓసీల సింహ గర్జన విజయవంతం చేయాలి

## తెలంగాణ రాష్ట్ర ఓసీ జేఏసీ అధ్యక్షులు గోపు జయపాల్ రెడ్డి





**పరకాల, డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):**జనవరి నెలలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానం హనుమకొండ పట్టణంలో జరిగే ఓసీల సింహగర్జన విజయవంతం చేయాలని ఓసి సంఘాల రాష్ట్ర అధ్యక్షులు గోపు జై పాల్ రెడ్డి అన్నారు ఓ సి సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం పరకాల కన్యకా పరమేశ్వరి ఆలయం లో శుక్రవారం రోజున వెలమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కొలుగూరిరాజేశ్వర్ రావు అధ్యక్షతన పరకాల మండల ఓ సి అగ్రకుల సంఘ నాయకుల సమావేశం జరిగినది. ఈ సమావేశానికి రెడ్డి, వెలమ, కమ్మ, బ్రాహ్మణ, వైశ్య మరియు మార్వాడి కుల నాయకులు హాజరైనారు. ముఖ్య అతిథి గా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఓసి జేఏసీ అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి, మాట్లాడుతూ ఓ సి లు అందరూ ఐక్యంగా ఉండాలని, ఓసి ఉద్యమాల ద్వారానే మన హక్కులను కాపాడుకోగలుగుతామని, మన పోరాటాల ఫలితంగా సాధించుకున్న 10% ఈబొ రిజర్వేషన్లపై జరుగుతున్న కుట్రలను తిప్పి కొట్టాలని, జాతీయ మరియు రాష్ట్రస్థాయి ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హతకు90 మార్కుల నుండి 70 మార్కులకు తగ్గించాలని, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి ఆదాయ పరిమితి ఎనిమిది లక్షల నుండి పది లక్షల వరకు పెంచాలని, ఈ డబ్ల్యూ ఎస్ వర్గాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలనే సమస్యలపై జనవరి నెలలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానం హనుమకొండలో అగ్రకుల పేదల సదస్సు జరిపి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిద్దామని కావున ఈ సమావేశానికి ఓసి కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి రెడ్డి, వెలమ, కమ్మ , వైశ్య మరియు బ్రాహ్మణ సంఘ నాయకులు నడిపెల్లి వెంకటేశ్వరరావు దుబ్బ శ్రీనివాస్ కామిడిసతీష్ రెడ్డి దగ్గు తిరుపతి రావు సూర్యదేవర సదానందం తమ్మి శెట్టి వెంకటేశ్వర్లు శ్రీ రామ్ రవీందర్ మాడుగుల పాపి రెడ్డి బూచి ప్రభాకర్ రెడ్డి కాటూరి రామ కృష్ణమా చార్య ఎర్ర లక్ష్మణ్ ప్రదీప్ కుమార్ ఆలోని ప్రశాంత్ గంటా సమ్మి రెడ్డి సతీష్ భూపతి లక్ష్మి పతి తదితరులు పాల్గొన్నారు.

---

# రైతులకు శుభవార్త

### ఇకనుండి యూరియా కష్టాలకు చెక్22/12/2025 సోమవారం నుండి 'యూరియా బుకింగ్ యాప్' ప్రారంభం

### పరకాల మండల ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గందె వెంకటేశ్వర్లు



**పరకాల, డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):**రైతులకు యూరియాను సులభంగా, పారదర్శకంగా, క్యూలైన్ల ఇబ్బందులు లేకుండా చేసేందుకు మరియు సమయానికి యూరియాను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ నుంచి యూరియా బుకింగ్ యాప్ ప్రారంభించనున్నార్డు. ఈ యాప్ ద్వారా రైతులు స్వయంగా లేదా రైతు బదులుగా ఎవరైనా యూరియాను బుక్ చేసుకునే సదుపాయం కల్పించబడింది. యూరియా బుకింగ్ సమయంలో పట్టాపాస్ బుక్ కు లింక్ అయిన మొబైల్ నెంబర్ కు ఌూ వస్తుంది. ఆ ఌూ ఆధారంగా యూరియా బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయబడుతుంది, దీనివల్ల అవకతవకలకు తావుండదు రైతులు తమకు అందుబాటులో ఉన్న సమీప అధీకృత ఎరువుల డీలర్ ను ఎంపిక చేసుకుని యూరియా బుక్ చేసుకునే సౌకర్యం ఈ యాప్ లో ఉంది, బుక్ చేసుకున్న యూరియాను 24 గంటల లోపు లేదా తరువాతి రోజు రాత్రి షాపు క్లోజ్ చేసే సమయం వరకు యూరియా తీసుకుని వెళ్లాలి, ఏదైనా కారణంతో తీసుకోకపోతే మళ్ళీ బుక్ చేసుకొని తీసుకోవచ్చు, జిల్లాను యూనిట్ గా చెయ్యడం జరిగింద్ధి. మీరు బుక్ చేసుకున్న యూరియా సమాచారం(బుకింగ్ ID నెంబరు మరియు రైతు వివరాలు) డీలర్ వద్దకు చేరుతాయి, తద్వారా మీ బుకింగ్ చేసుకున్న యూరియా మీకు మాత్రమే రిజర్వ్ చేయబడుతుంది, వేరే వారికి అమ్మడానికి వీలు లేదు.ద్ధ భూమి విస్తీర్ణం ఎకరాల ఆధారంగా మరియు వేసిన పంటల ఆధారంగా రైతులకు యూరియా బస్తాల సంఖ్య జారీ చేయబడుతుంద్ధి. ఈ యాప్ ద్వారా అన్ని రకాల రైతులకు మరియు పంటలు పండిచే ప్రతి ఒక్క రైతుకు యూరియా అందించబడును పట్టా పాస్ బుక్ కలిగిన రైతులు, ROFR పాస్ బుక్ కలిగిన రైతులు, పట్టా పాస్ బుక్ లేని అసైన్డు రైతులు (పంట నమోదు ఆధారంగా), కౌలు రైతులు కూడా యూరియాను బుక్ చేసుకునే సదుపాయం కల్పించబడింది.ద్ధ రైతులు మీ యొక్క యాసంగి పంటలు నమోదు కూడా ఇందులో పొందుపరుచుకొనే అవకాశం ఉంది, ఆ యొక్క పంటల నమోదు సమాచారం తదుపరి వరి, మొక్కజొన్న పంటల కొనుగోలు చేసే సమయాన ఉపయోగపడుతుంది కాబట్టి వేసిన పంటలు జాగ్రత్తగా నమోదు చేసుకోవాల్ధి. భూమి విస్తీర్ణాన్ని అనుసరించి ప్రతి 15 రోజుల వ్యవధిలో విడతల వారీగా యూరియా బుకింగ్ చేసుకునే విధానం అమలులో ఉంటుంది. దీని వలన యూరియా సరఫరాలో అంతరాయం లేకుండా ఉండటంతో పాటు, అక్రమ నిల్వలు మరియు దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయబడుతుంది.1 ఎకరం లోపు రైతులు ఒకే విడతలో1నుండి 3 ఎకరాలు రెండు విడతలలో3 నుండి 20 ఎకరాలు ఉన్న రైతులు మూడు విడతలలో యూరియాను బుక్ చేసుకోవచ్చ్ధు దయ చేసి రైతులు సహకరించి ఈ యూరియా బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని మనవ్ధి. బుకింగ్ చెయడం తెలిసిన అభ్యుదయ రైతులు, గ్రామ యువత వాలంటీర్లుగా ముందుకు వచ్చి తోటి రైతులకు యూరియా బుకింగ్ లో సహాయపడగలరని మనవి.

---

# వయో వృద్ధుల సంక్షేమం కొరకు న్యాయ సేవలు






## వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ

**హన్మకొండ, డిసెంబర్ 20 (పీసీ డబ్ల్యూ న్యూస్):** "తల్లిదండ్రులు మరియు వృద్ధుల సంరక్షణ – మన సామాజిక మరియు చట్ట పరమైన బాధ్యత అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ తెలిపారు. వరంగల్ కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం వృద్ధుల సంక్షేమం కొరకు ఏర్పాటు చేసిన న్యాయ సేవల శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ, వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద తో కలసి ప్రారంభించారు. ఈ ఉచిత న్యాయ సేవా శిబిరం కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు, ఇది మన ఇంట్లో ఉన్న వృద్ధులకు మనం ఇచ్చే భరోసా అని అన్నారు. వృద్ధులలో ఆత్మగౌరవం తగ్గకూడదని, నేటి సమాజంలో మారుతున్న జీవనశైలి వల్ల చాలామంది వృద్ధులు ఒంటరితనాన్ని, నిర్లక్ష్యాన్ని ఎదుర్కొంటున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని భారత ప్రభుత్వం 2007లో "తల్లిదండ్రులు మరియు వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం" తీసుకు వచ్చిందని తెలిపారు. వృద్ధులు పోషణ పొందే హక్కు, ఆస్తి రక్షణ, తక్షణ పరిష్కారం మొదలగు హక్కులు కలిగి ఉన్నారని వివరించారు.ఏవైనా సమస్యలు ఉంటే నిర్భయంగా ఈ న్యాయ సేవా శిబిరమును సంప్రదించి, ఉచిత న్యాయ సలహాలు పొందాలని సూచించారు. వృద్ధులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, వారికి అవసరమైన న్యాయ సహాయం సకాలంలో అందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్, ఆర్.డి.ఓ. టి.సుమ, డి.ఏ.ఓ.ఫణి కుమార్, న్యాయవాది యస్. కుమార్, పారా లీగల్ వాలంటీర్ ఆలేటి.డార్కస్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, వరంగల్ అధ్యక్షులు మల్లారెడ్డి, వయోవృద్ధులు పాల్గొన్నారు.

---

## కొత్తకొండ జాతర బ్రహ్మోత్సవాలకు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశం

**హన్మకొండ, డిసెంబర్ 20 (పీసీ డబ్ల్యూ న్యూస్):** భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో జనవరి 9 నుంచి 18 వరకు జరగనున్న శ్రీ వీరభద్రస్వామి జాతర బ్రహ్మోత్సవాలను ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం జరిగిన సమీక్షా సమావేశంలో వివిధ శాఖల ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. జాతరకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున సీసీ కెమెరాలు, పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తుల వాహనాలు, ఆర్టీసీ బస్సులకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని, అదనపు బస్సు సర్వీసులు నడపాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య శిబిరాలు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని, రహదారుల ఇరువైపుల ముళ్లకంపలు తొలగించి అవసరమైన చోట మొరం పోయించాలని తెలిపారు. జాతర సందర్భంగా అక్రమ మద్యం నియంత్రణకు ఎక్సైజ్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్, ఆలయ ఈఓ కిషన్ రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డీఎంహెచ్ఓ డా. అప్పయ్య, ఆర్టీసీ డీఎం అర్పిత, తహసీల్దార్ రాజేష్, ఎంపిడివో వీరేశం తదితరులు పాల్గొన్నారు.



---

# ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల యూనియన్ నర్సంపేట డిపో అధ్యక్షుడిగా నల్ల శ్రీను ఎన్నిక



**నర్సంపేట డిసెంబర్ 20 (పీసీ డబ్ల్యూ న్యూస్):** నర్సంపేట ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల యూనియన్ నర్సంపేట డిపో అధ్యక్షుడిగా సంగెం మండలం వంజరపల్లె( మచ్చాపూర్) గ్రామానికి చెందిన నల్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శనివారం స్థానిక నర్సంపేట పట్టణంలో ఆర్టీసీ నర్సంపేట డిపోలో పని చేస్తున్న అద్దె బస్సు డ్రైవర్లు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో అద్దె బస్సు డ్రైవర్ల నర్సంపేట డిపో యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిపో అధ్యక్షులుగా నల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కందికొండ రాజు, కార్యదర్శి కట్ల ప్రశాంత్, కోశాధికారి ఎరుకల రాజు, సహాయ కార్యదర్శి కరిమిళ్ళ సంపత్ రావు, సోడ రంజిత్ కుమార్, నకినబోయిన శ్రావణ్, తాబేటి రఘు, పంజాల దేవేందర్ కార్యవర్గ సభ్యులు మాలోతు హరిలాల్, బొబ్బల మురళి, అర్వానపల్లి వెంకటేశ్వర్లు, బొడ్డు రవీందర్, భూక్య భాస్కర్,ఓర్సు వంశీ నూతన కమిటీ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. నర్సంపేట డిపోలో మొత్తం అద్దె బస్సులు 36 ఉన్నాయి. అందులో ఆర్డినరీ బస్సులు 20, ఎక్స్ ప్రెస్ బస్సులు 16... ప్రస్తుతం రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. ఈ 36 బస్సుల మీద అద్దె బస్సు డ్రైవర్లు సుమారుగా 80 మంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డిపో అధ్యక్ష, కార్యదర్శులు నల్ల శ్రీనివాస్, కట్ల ప్రశాంత్ మాట్లాడుతూ. ఎన్నో నమ్మకంతో మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు తోటి అద్దె బస్సు డ్రైవర్లకు కృతజ్ఞతలు చేశారు... యూనియన్ బలోపేతం కోసం నిరంతరం పాటు పడతామని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత మహాలక్ష్మి పథకం కోసం బస్సు డ్రైవర్లు కష్టపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. తమపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఉపయోగకారిగా ఉండాలని వారు అన్నారు.

# అయినవోలు మల్లికార్జున స్వామి జాతరను విజయవంతం చేయాలి

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి
- అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి కొండ సురేఖ



**హన్మకొండ, డిసెంబర్ 20 (పీసీ డబ్ల్యూ న్యూస్):**హన్మకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలో జరపనున్న మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల జాతరను అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. శనివారం హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో అయినవోలు మల్లికార్జున స్వామి జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జనవరి 13 నుండి మార్చి 19 వరకు మల్లికార్జున స్వామి ఉత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, కలెక్టర్ స్నేహ శబరీష్, ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కె ఆర్ నాగరాజు



**హన్మకొండ, డిసెంబర్ 20 (పీసీ డబ్ల్యూ న్యూస్):**ధర్మసాగర్ మండలం కరుణాపురం లోని క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కె ఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘాల పాల్సన్ రాజ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రభువు ఆశీర్వాదలు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం వంటి మానవీయ విలువలకు ప్రతీక అని తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శ ప్రాయమని, వాటిని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. పరస్పర సహకారం, సహనం, సోదర భావంతో జీవించడమే క్రిస్మస్ పండుగ సందేశమని తెలిపారు. ఈ పండుగను క్రైస్తవులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తాం: తెలగారం సర్పంచ్ వై విజయలక్ష్మి



**కల్లూరు, డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మండల పరిధిలోని తెలగవరం గ్రామపంచాయతీ సర్పంచ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా యల్లమందల విజయ లక్ష్మి గెలుపొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలగారం గ్రామపంచాయతీ లో ఉన్న సమస్యలు కుక్కల బెడద, కోతుల వల్ల కలిగే ఇబ్బందులని పరి ష్కరిస్తానని అన్నారు. అంతే కాక పంట పొలాలకు వెళ్ళే రోడ్లు, పారిశుధ్య పనులు, వీధి దీపాలు, మంచి నీటి సమస్య, వాటర్ ట్యాంక్ మరమ్మతులు ఇంకా సమస్యలన్నింటినీ సత్తుపల్లి నియోజవర్గ శాసనస భ్యులు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ల సహకారంతో గ్రామభి వృద్ధిసా ధిస్తానని ప్రభుత్వ నిధులతోపాటు సొంత నిధులతోకూడా గ్రామాభి వృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్య క్రమంలో మాచినేని శంకర్ రావు,దొబ్బల శ్రీనివా సరావు, జమ్ముల నారాయణ రావు, యల్లమందల శ్రీనివాసరావు, గడిపర్తి హనుమంతరావు, బొగ్గవ రపు వేంకటేశ్వర రావు, యల్లమందల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలు ఏర్పాట్లపై సమీక్ష

**క్రిస్మస్ పండగను ప్రభుత్వ ఆదేశాల మేరకు వైభవంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**





**వరంగల్,డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** క్రిస్మస్ పండగను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజక వర్గానికి 2 లక్షలు ఖర్చుతో మూడు నియోజక వర్గాల వారిగా వరంగల్ నర్సంపేట వర్ధన్నపేట తహసీల్దార్లకు ఏర్పాట్లు పురమాయించారు. ఈ పండుగ ఏర్పాట్లను అధికార యంత్రాంగం డబ్ల్యూఎంసి కమిషనర్, డిపిఓ, ఎలక్ట్రిసిటీ, పోలీస్ తదితర శాఖల అధికారుల కు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుటకు తగు ఏర్పాటు చేయాలని, గత క్రిస్మస్ పండగలో ఏదేని అవాంతరాలను పునరావృతం కాకుండా చూడాలని జిల్లా మైనారిటీ అధికారిని ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయం తో పని చేయాలని, పండగ వాతావరణం శాంతి యుతంగా, ఆనందంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్ నర్సంపేట ఆర్డీవో లు సుమా ఉమారాణి లు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, సంబంధిత మండలాల తాసిల్దార్లు, దీన్ దయాల్ పాస్టర్, వినయ్ పాస్టర్, దావీద్ కొండ, ప్రభాకర్, ఎమ్మెస్ రాజు మాడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాటేపల్లిని పరామర్శించిన జాబిశెట్టి



**కల్లూరు, డిసెంబర్20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్ ను బిఆర్ఎస్ నాయకులు జాబిశెట్టి హాస్పిటల్ అధినేత జాబిశెట్టి శ్రీనివాసరావు, లింగాల గ్రామ కాంగ్రెస్ నాయకులు కృష్ణ అర్జున్ రావు శనివారం పరామర్శించినారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని, ఆరోగ్యానికి సంబంధించిన తగు సూచనలు సలహాలు ఇచ్చి త్వరగా కోలుకోవాలని కోరారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..

**- లబ్ధిదారులకు అందించిన బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి..**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆడపిల్ల పెళ్లి పేదింటికి భారం కాకూడదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు వరం అన్నారు క్యాంపు కార్యాలయం ఇంచార్జి బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.. శనివారం కూసుమంచి మండలం తురకగూడెం గ్రామానికి చెందిన కల్యాణలక్ష్మి చెక్కులను సర్పంచ్ బుర్ర కృష్ణతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బుర్ర కృష్ణ మాట్లాడుతూ.. ఆడపిల్ల పెళ్ళికి పెద్దన్నల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. తొలిసారిగా సర్పంచ్ గా ఎన్నికైన తరువాత ఇలాంటి సంక్షేమ కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కగూడెం సర్పంచి బుర్ర కృష్ణ, ఉప సర్పంచ్ కొమ్ము ఎల్లమ్మ, వార్డు మెంబర్లు కొమ్ము సుధాకర్, కన్నెబోయిన భద్రకాళి, కన్నెబోయిన సురేష్ , కొమ్ము గోపి, నాయకులు బుర్ర వెంకన్న, బుర్ర వీరబాబు, బుర్ర మమత, బుర్ర రజిత, కన్నెబోయిన తిరపయ్య , బొల్లం లింగరాజు, వల్లెపు గోపాలరావు, గణపారపు వినయ్ , కన్నెబోయిన లింగరాజు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్‌లో పెద్ద ఎత్తున కొనసాగుతున్న చేరికల వెల్లువ...







**మానకొండూర్,డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి సర్పంచుల్లో చాలా మంది కాంగ్రెస్ పార్టీ చేరేందుకు క్యూ కడుతున్నారు. రోజురోజూ చేరికల వెల్లువ కొనసాగుతున్నది. బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచులు కొందరు ఇప్పటికే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా, స్వతంత్రంగా పోటీ చేసి గెలుపొందిన సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారు. అందులో భాగంగానే శనివారం బెజ్జంకి మండలం బేగంపేట గ్రామ సర్పంచు ఏల విజయ-శ్రీనివాస్,ఉప సర్పంచ్ మధు, శంకరపట్నం మండలం ముత్తారం సర్పంచు మారవేణి రాజయ్య, తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామ సర్పంచ్ ఆసోద శ్రీనివాస్, మానకొండూర్ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామ ఉప సర్పంచ్ మహేందర్ రెడ్డితోపాటు అనేక గ్రామాల వార్డు సభ్యులు గుంటుక అంజలి, మంద వికాస్, కొలిపాక రజిత, మంద కుమార్ తదితరులకు ఎల్ఎండీ కాలనీలోని ప్రజా భవన్ లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.అలాగే ఇల్లంతకుంట మండలం అనంతారం, ఒబులాపురం, బెజ్జంకి మండలం తోటపల్లి, మానకొండూర్ మండలం గంగిపల్లి, కొండపలకల గ్రామాలకు చెందిన వార్డు సభ్యులు, పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, గన్నేరువరం మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, శ్రీగిర రంగారావు, గోపు మల్లారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేష్, తిరుపతిరెడ్డి, రాములు యాదవ్, వినోద్,ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ పి.రాజశేఖర్, శీలం నర్సయ్య, బుర్ర తిరుపతి, జనగం శంకర్, పిట్టల అంజయ్య, వరుణ్, రాజమహేందర్, అజయ్,లక్ష్మణ్,కొరిమి మల్లయ్య, కనకయ్య, బుర్ర అంజయ్య, నూనె రాజేందర్,ఇజిగిరి రాజమౌళి, కె.రామచంద్రయ్య, పంజాల రాజవీరు, కనకం రవీందర్, సుద్దాల రాజేందర్, పల్లె మహేష్, ఇజిగిరి శ్రీనివాస్, ఎం.సంతు, గాలి మల్లయ్య, మారవేణి కృష్ణ, మంద రామయ్య, మారవేణి శ్రీకాంత్, కనకం కుమార్, నాగిశెట్టి రాజయ్య, దూలం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సుజాత విద్యానికేతన్ పాఠశాలలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం




**హన్మకొండ, డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):**66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల హసన్ పర్తి యందు అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతరామ్ కర్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి డిసెంబర్ 21/2024 ను ప్రపంచ ధ్యాన దినోత్సవం గా గుర్తించడం మన దేశానికి గర్వ కారణమని, సమకాలీన జీవనశైలిని మెరుగు పరచడానికి ధ్యానం పనికి వస్తుందని ఇది మన దేశంలో పురాతనమైన విధానమని భావోద్వేగా సమతుల్యత ను సాధించి న్యూరో ప్లాస్టి సిటీని ప్రభావితం చేసే విధంగా ఉంటుందని, నేటి వేగవంతమైన జీవితంలో తరచుగా ఒత్తిడి మానసిక రుగ్మతలతో బాధ పడుతున్నామని దానికి చక్కటి పరిష్కారం యోగ మరియు ధ్యానము అని విద్యార్థులు ప్రతిరోజు ధ్యానం చేయాలని తద్వారా మానసిక ప్రశాంతత ఏర్పడి చదువుపై శ్రద్ధ పెంపొందు తుందని అన్నారు. రోగ నిరోధక వ్యవస్థ పని తీరును మెరుగు పరిచి హృదయ ఆరోగ్యం పై సానుకూల ప్రభావాన్ని చూపి రక్తపోటు షుగర్ వ్యాధులను నియంత్రి స్తుందని తెలిపినారు విద్యార్థులుగా మీరు ఇప్పటి నుండే మన భారతీయ జీవన విధానంలో అంతర్భాగ మైన యోగా మరియు ధ్యానాన్ని అలవాటు చేసుకుని ఉన్నత చదువులు చదివి భావి జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలని ఉద్బోధించారు. మొదటి సారిగా ఐక్యరాజ్య సమితి మన భారతీయ జీవన విధానంలో అంతర్భాగమైన ధ్యానమును ప్రపంచ ధ్యాన దినోత్సవంగా నిర్వహించడం మనకు లభించిన గొప్ప గుర్తింపుని అన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఈ. వెంకట్, అచ్యుత్ రెడ్డి, పి. వెంకటేశ్వర్లు, ఈ. ప్రవీణ్, వై. అరుణ, సిహెచ్. సంధ్య, సుచిత్ర, టి. గీత, ప్రవళిక, రాధాకుమారి, సబిహా, సరిత, దేవిక, లావణ్య, పాల్గొన్నారు.



# ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల:గేట్లు ఎత్తిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...









**మానకొండూర్,డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** బెజ్జంకి,ఇల్లంతకుంట మండలాల్లో సాగులో ఉన్న పంట భూములు దెబ్బతినకుండా సకాలంలో కాలువల ద్వారా నీరందిస్తున్నామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శనివారం ఇల్లంతకుంట మండలం అంతగిరి వద్ద అన్నపూర్ణ ప్రాజెక్టు నుంచి కాలువల ద్వారా నీరందించేందుకు ఆయన ఎస్సారెస్పీ అధికారులతో కలిసి గేట్లను ఎత్తివేశారు. అలాగే కందికట్కూర్ వల్లంపట్ల గ్రామాల మధ్యగల మిడ్ మానేరు జలాశయం గేట్లను ఎత్తేసి నీటిని కాలువలకు విడుదల చేశారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అన్నపూర్ణ ప్రాజెక్టు నుంచి 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం వల్ల సాగులో ఉన్న 15వేల ఎకరాల ఆయకట్టుకు నీరందుతుందన్నారు.అలాగే మిడ్ మానేరు నుంచి 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం వల్ల ఆ మండలాల రైతులకు మేలు జరుగుతుందన్నారు. ముందుగానే నీరు విడుదల చేయడం వల్ల రైతులు వరినాట్లు వేసుకున్న రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. మిడ్ మానేరు నుంచి విడుదలైన నీరు గన్నేరువరం, ఇల్లంతకుంట మండలాల మీదుగా గౌరవెల్లి వరకు వెళుతుందని ఆయన చెప్పారు.ఇప్పుడున్న ఆయకట్టు విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు భూసేకరణ చేపట్టాల్సి ఉంటుందని, ఆ దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే చెప్పారు.పర్యాటక కేంద్రంగా అంతగిరి అభివృద్ధి:రాబోయే రోజుల్లో అంతగిరి(అన్నపూర్ణ ప్రాజెక్ట్ )ని పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. పర్యాటక కేంద్రంగా అంతగిరిని అభివృద్ధిపర్చాలనే ఈ ప్రాంత వాసుల కోరికను నెరవేర్చే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. అందులో భాగంగా ప్రభుత్వం దృష్టికి, ముఖ్యంగా పర్యాటకశాఖా మంత్రి జూపెల్లి కృష్ణారావు దృష్టికి తీసుకు వెళతానని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ ఎస్సీ, ఈఈ, డీఈలతోపాటు ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు పసుల వెంకటి, నవీన్, గూడ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 22న ప్రకృతి విపత్తులపై మాక్ డ్రిల్: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హన్మకొండ, డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):**ప్రకృతి విపత్తులుసంభవించినప్పుడు రెస్క్యూ బృందాల సహాయక చర్యలు, పునరావాస కేంద్రాల్లో ఏర్పాట్లు, వైద్య సహాయం అందించే విధానంపై ఈనెల 22 న జిల్లాలోని రెండు ప్రాంతాలలో మాక్ డ్రిల్ ( ఎక్సర్సైజ్ ) ను నిర్వహిస్తున్నట్లు హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. శనివారం హన్మకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎస్ డి ఆర్ ఎఫ్, అగ్నిమాపక, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, ఇతర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ నెల 22న నిర్వహించే మాక్ ఎక్సర్సైజ్ లో భాగంగా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వరద ప్రభావిత ప్రాంతాలు, పునరావాస కేంద్రాల్లో వరద ముంపు ప్రభావిత ప్రాంతాల ప్రజలకు కల్పించే వసతులు, చేయాల్సిన ఏర్పాట్ల బాధ్యతలను అధికారులకు కేటాయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విపత్తుల సమయంలో జరిగే సంఘటనలపై ఈ నెల 22న నిర్వహించే మాక్ డ్రిల్ గురించి సమ్మయ్య నగర్ ప్రాంత ప్రజలకు తెలియజేయాలని మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డిని ఆదేశించారు. మాక్ డ్రిల్ నిర్వహించే ప్రాంతాలకు సంబందించిన రూట్ మ్యాపును సిద్ధం చేయాలన్నారు. పునరావాస కేంద్రాల (రిలీఫ్ క్యాంపు)లో ప్రజలకు భోజనం, తాగునీరు, ఇతర వసతులను కల్పించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. రిలీఫ్ క్యాంపులో పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు. మాక్ డ్రిల్ సందర్భంగా సమ్మయ్య నగర్ ప్రాంత ప్రజలతో ప్రకృతి విపత్తులపై అవగాహన కల్పించాలని అన్నారు. మాక్ డ్రిల్ నిర్వహించే సమ్మయ్య నగర్, రెడ్డిపురం చెరువు వద్ద అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ఈనెల 22వ తేదీన నిర్వహించే మాక్ ఎక్సర్సైజ్ సమ్మయ్య నగర్, రెడ్డిపురం లలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై వి గణేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, హనుమకొండ ఏసిపి నరసింహారావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుదర్శన్ రెడ్డి, ఎస్డిఆర్ఎఫ్ అధికారి రవి చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా: మర్లపాడు సర్పంచ్ రాచబంటి చిన్నకృష్ణ



**కల్లూరు, డిసెంబర్20 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మండల పరిధిలోని మర్లపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాచబంటి చిన్నకృష్ణ విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలలో ఇచ్చిన హామీలను తప్పకుండా నెర వేర్చుతానని అన్నారు. గ్రామంలో కావల్సిన మౌలిక వసతులు కల్పించడంలో నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సీతారామరాజు, మాజీ సర్పంచ్ మోదుగు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాడే పట్టి.. కన్నీటి వీడ్కోలు..!



**కూసుమంచి, డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాజకీయం అంటే కేవలం పదవులు... అధికార దర్పం మాత్రమే కాదు.. అంతకు మించిన ఆత్మీయ అనుబంధమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిరూపించారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తూ... తన వెన్నంటి నడిచిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు యడవల్లి రామిరెడ్డి అకాల మరణం ఆయన్ని తీవ్రంగా కలచివేసింది. శనివారం పాలేరులో జరిగిన రామిరెడ్డి అంత్యక్రియల్లో మంత్రి పాల్గొన్న తీరు అక్కడున్న వేలాది మంది కళ్లను చెమర్చింది. **అధికార హోదా మరచి..** అంత్యక్రియల సందర్భంగా మంత్రి పొంగులేటి తన ప్రోటోకాల్‌ను పక్కన పెట్టారు. తన ప్రియతమ అనుచరుడికి కడసారి వీడ్కోలు పలుకుతూ మంత్రి స్వయంగా పాడే మోశారు. సాధారణ కార్యకర్తలు, ఇతర నాయకులతో కలిసి శ్మశాన వాటిక వరకు నడిచి తనపై ఉన్న అపారమైన గౌరవాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు. ఒక రాష్ట్ర మంత్రి హోదాలో ఉండి కూడా, తన అనుచరుడి కోసం పాడే పట్టి.. కన్నీటి వీడ్కోలు పలకడాన్ని చూసి పాలేరు ప్రజలు భావోద్వేగానికి లోనయ్యారు. **-పాలేరు శోకసంద్రం...** సీనియర్ నాయకుడు రామిరెడ్డి మృతితో పాలేరు గ్రామం మౌన రోదనతో నిండిపోయింది. వేలాదిగా తరలివచ్చిన జనాభా.

# ఎబివిపి తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మేళనం

- తెలంగాణలోని ప్రతి విశ్వవిద్యాలయానికి 1000 కోట్లు కేటాయించాలి
- మాచర్ల రాంబాబు ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి



**హన్మకొండ, డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కాకతీయ విశ్వ విద్యాలయంలో ఈ నెల 22,23 వ తేదిలలో ఎబివిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు కాకతీయ విశ్వ విద్యాలయంలోని ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు. ఎబివిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వ విద్యాలయ విద్యార్థుల సమ్మేళనానికి రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల నుండి దాదాపు 1000 మంది విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొంటారని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సభల్లో జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపి-2020) లో వస్తున్న మార్పుల పై అవగాహన పెంపొందించడం తో పాటు రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వ దమన కాండను విద్యార్థి లోకానికి తెలియ పరుస్తుమన్నారు. అదే విధంగా దేశంలో, ప్రపంచంలో నెలకొన్న అనేక సామాజిక సమస్యల పట్ల గ్రూప్ ల వారిగా విద్యార్థులతో చర్చల్లో పాల్గొని అవగాహన కల్పించి విద్యార్థి లోకాన్ని చైతన్యవంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలక్రిష్ణ రెడ్డి, గౌరవ అతిథిగా కే.యూ వీ.సీ కర్నాటి ప్రతాప్ రెడ్డి, ఎబివిపి అఖిల భారత సహ సంఘటన మంత్రి బాలక్రిష్ణ జీ, తెలంగాణ ప్రాంత ప్రముఖ్ డాక్టర్ మాసాడి బాబురావు, క్షేత్ర సంఘటన కార్యదర్శి చిరిగే శివ కుమార్ లు పాల్గొంటారని తెలిపారు. **ప్రతి విశ్వవిద్యాలయానికి 1000కోట్లు కేటాయించాలి** తెలంగాణలో ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 1000 కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం లో కీలక పాత్ర పోషించిన కాకతీయ యూనివర్సిటీ తో పాటు మిగిలిన అన్ని సంప్రదాయ యూనివర్సిటీల్లో బడుగు, బలహీన, అణగారిన విద్యార్థులే విద్యను అభ్యసిస్తున్నారు కానీ ఆ యూనివర్సిటీ ల్లో మౌళిక వసతులు కరువై విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి విశ్వవిద్యాలయానికి 1000కోట్లు కెటాయించి యూనివర్సిటీలను అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే కాలంలో ఎబివిపి ఆధ్వర్యంలో విద్యార్థి ఉద్యమాలు నిర్వహించి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కే.యూ ఎబివిపి అధ్యక్షులు ఉబ్బటి హరికృష్ణ, కార్యదర్శి జ్ఞానేశ్వర్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి అంబాల కిరణ్, వరంగల్ మహా నగర ఉపాధ్యక్షులు డాక్టర్ ఆగపాటి రాజ్ కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు సరయి, కార్యదర్శి వీక్షిత, ధనలక్ష్మి, సాయి, అఖిల్, క్రాంతి వినయ్, పాల్గొన్నారు.

# వీబీ రామ్ జీ బిల్లులు దహనం

- ఉపాధిహామీ పథకం చట్టం నిర్వీర్యానికి కేంద్రం కుట్రలు





**కల్లూరు, డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** చట్టం రద్దును వ్యతిరేకిస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వీబీ జీ రామ్ జీ బిల్లులను శనివారం దహనం చేశారు. మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో వున్న బీజేపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ దాని స్థానంలో వీ బీ జీ రామ్ జీ బిల్లును తీసుకువచ్చిన కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో ఏకపక్షంగా ఆమోదించుకొందని దీనిని వ్యతిరేకిస్తూ కల్లూరులో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బిల్లు ప్రతులను దహనం చేశారు. ఈసందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్షుడు తన్నీరు క్రిష్ణార్జునరావు మాట్లాడుతూ వామపక్షాల పోరాటంతో 2005 వ సంవత్సరం లో సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ తీసుకు వచ్చిన వీ బీ రామ్ జీ 2025 పథకాన్ని వెంటనే రద్దుచేయాలని మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా అమలుచేయాలని డిమాండ్ చేశారు. నూతన చట్టం 125 రోజుల పనిదినాలు కల్పిస్తామని చెప్పటం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని అన్నారు. కూలీ డబ్బులు పెంచకుండా తగ్గించడం పేదలను వంచించి పెద్దలకు పంచటమేనని అన్నారు. బిల్లులు ఉపసంహరించుకొని వెంటనే మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో షేక్ మహబూబ్, వద్రాణపు సత్యం, రవి, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథంతోనే ఉజ్వల భవిష్యత్తు







- బల్లేపల్లి సైన్స్ ఫెయిర్ లో 'శ్రీ వైవిధ్య' విద్యార్థుల ప్రతిభ

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు బల్లేపల్లిలోని ఎస్.ఎఫ్.ఎస్ పాఠశాల వేదికైంది. శనివారం ఇక్కడ నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలో జిల్లా నలుమూలల నుండి వందలాది మంది విద్యార్థులు తమ వినూత్న ప్రయోగాలతో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంలోని ప్రముఖ విద్యాసంస్థ 'శ్రీ వైవిధ్య ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ' విద్యార్థులు చురుగ్గా పాల్గొని, తమ వైవిధ్యమైన ప్రాజెక్టులతో సందర్శకులను ఆకట్టుకున్నారు. **ప్రయోగాత్మక అభ్యాసమే విజయానికి మార్గం** ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన శ్రీ వైవిధ్య ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ డైరెక్టర్లు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నేటి పోటీ ప్రపంచంలో కేవలం పుస్తక పఠనం మాత్రమే సరిపోదని, ప్రతి అంశాన్ని ప్రయోగాత్మకంగా అర్థం చేసుకున్నప్పుడే సబ్జెక్టుపై పట్టు వస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ?"శాస్త్ర సాంకేతిక రంగాలలో వస్తున్న మార్పులను విద్యార్థులు క్షేత్రస్థాయిలో గమనించాలి. ప్రయోగాత్మక అభ్యాసం ద్వారా విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచనలు మెరుగుపడతాయి, తద్వారా ఐఐటి, నీట్ వంటి జాతీయ స్థాయి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం సులభతరమవుతుంది." అని డైరెక్టర్లు పేర్కొన్నారు. **విశ్లేషణ :** విద్యా రంగంలో సైన్స్ ఫెయిర్‌ల ప్రాముఖ్యత ఈ కార్యక్రమం కేవలం ప్రదర్శనకే పరిమితం కాకుండా, విద్యార్థులలో పరిశోధనా తృష్ణను పెంచేలా సాగింది. **నైపుణ్య వికాసం :** విద్యార్థులు తాము తయారు చేసిన మోడల్స్ గురించి వివరించడం ద్వారా వారిలో కమ్యూనికేషన్ స్కిల్స్, ఆత్మవిశ్వాసం పెరిగాయి. **సామాజిక స్పృహ :** పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక ఇంధన వనరులు, స్మార్ట్ సిటీ టెక్నాలజీ వంటి అంశాలపై శ్రీ వైవిధ్య విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు సామాజిక సమస్యలకు పరిష్కారాలను చూపేలా ఉన్నాయి. **పాల్గొన్న ప్రముఖులు** శ్రీ వైవిధ్య అకాడమీ డైరెక్టర్లతో పాటు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు, మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అకాడమీ యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.

# ఆత్మీయుడి పాడే మోసిన మంత్రి పొంగులేటి

- గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు
- స్మశానం వరకూ వెళ్లి కడసారి వీడ్కోలు
- ఆత్మీయుడికి కన్నీటితో వీడ్కోలు..!



**కూసుమంచి, డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాజకీయం అంటే కేవలం పదవులు... అధికార దర్పం మాత్రమే కాదు.. అంతకు మించిన ఆత్మీయ అనుబంధమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిరూపించారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తూ... తన వెన్నంటి నడిచిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు యడవల్లి రామిరెడ్డి అకాల మరణం ఆయన్ని తీవ్రంగా కలచివేసింది. శనివారం పాలేరులో జరిగిన రామిరెడ్డి అంత్యక్రియల్లో మంత్రి పాల్గొన్న తీరు అక్కడున్న వేలాది మంది కళ్లను చెమర్చింది. **అధికార హోదా మరచి..** అంత్యక్రియల సందర్భంగా మంత్రి పొంగులేటి తన ప్రోటోకాల్‌ను పక్కన పెట్టారు. తన ప్రియతమ అనుచరుడికి కడసారి వీడ్కోలు పలుకుతూ మంత్రి స్వయంగా పాడే మోశారు. సాధారణ కార్యకర్తలు, ఇతర నాయకులతో కలిసి శ్మశాన వాటిక వరకు నడిచి తనపై ఉన్న అపారమైన గౌరవాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు. ఒక రాష్ట్ర మంత్రి హోదాలో ఉండి కూడా, తన అనుచరుడి కోసం పాడే పట్టి.. కన్నీటి వీడ్కోలు పలకడాన్ని చూసి పాలేరు ప్రజలు భావోద్వేగానికి లోనయ్యారు. **పాలేరు శోకసంద్రం...** సీనియర్ నాయకుడు రామిరెడ్డి మృతితో పాలేరు గ్రామం మౌన రోదనతో నిండిపోయింది. వేలాదిగా తరలివచ్చిన జనవాహిని మధ్య అంత్యక్రియలు ముగిశాయి. "పార్టీ ఒక నిబద్ధత గల సీనియర్ నాయకుడిని కోల్పోయింది. నా రాజకీయ ప్రయాణంలో రామిరెడ్డి పాత్ర మరువలేనిది" అని మంత్రి ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# కక్షపూరిత రాజకీయాలకు గుణపాఠం తప్పదు







- నిరంతరం ప్రజా సేవలో ఉండండి
- బిఆర్ఎస్ పార్టీ నూతన సర్పంచుల అభినందనసభలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

**పెనుబల్లి, డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కక్షపూరిత రాజకీయాలు చేస్తే గుణపాఠం తప్పదని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటయ్య హితవు పలికారు. శనివారంమండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు అధ్యక్షతన నూతనంగా గెలిచిన సర్పంచులకు వి. ఎం బంజర్ సప్తపది ఫంక్షన్ హాల్ నందు అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అభినందన సభ కి రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని పెనుబల్లి మండల పరిధిలో గెలిచిన ప్రతి బిఆర్ఎస్ సర్పంచులకు శాలవల తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజశారు. ఇదే క్రమంలో మాట్లాడుతూ రాబోయే కాలంలో ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపల్, ఎన్నికల్లో కచ్చితంగా గులాబీ జెండా ఎగర వేద్దాం. గెలిచిన సర్పంచులు విజయగర్వంతో కాకుండా నిరంతరం ప్రజా సేవలో ప్రజల మధ్య ఉండాలని సూచించారు. ఓడిపోయిన వారు ఆదేర్య పడుద్దని రాబోయే కాలంలో వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని కోరారు. మనవాళ్లను ఎన్ని ఇబ్బందులు పెట్టినా అధైర్య పడక ధైర్యంతో ముందుకు సాగారు. ఇప్పటికైనా బెదిరింపు రాజకీయాలతో ఏమి సాధించలేరని సూచించారు. కక్షపూరిత రాజకీయాలు చేస్తే ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులున్నారు.

# బిజెపి సర్పంచులను గ్రామ అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతాం...

## • ప్రజా ప్రతినిధుల సన్మాన సభలో జిల్లా అధ్యక్షుడు గంగాడి...

**మానకొండూర్,డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):**అధికార పార్టీకి దీటుగా బిజెపి సర్పంచులను గ్రామ అభివృద్ధిలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో ఆదర్శంగా నిలుపుతామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మొలంగూర్ లోని విఎస్ఆర్ గార్డెన్ లో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఎనుగుల అనిల్ అధ్యక్షతన బిజెపి ఆధ్వర్యంలో గెలిచిన ప్రజాప్రతినిధులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులు హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు పరిధిలో చరిత్ర తిరగరాసిందని, గతంలో కంటె మెరుగైన స్థానాలను గెలుచుకున్నామని తెలిపారు. అధికార వారికి దీటుగా మండలంలో బిజెపి మంచి స్థానాలు గెలుచుకుందని భవిష్యత్తులో శంకరపట్నంలో బిజెపి పాగా వేయడం ఖాయమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని అందుకే పార్టీ సింబల్ తో ముందుకు పోయే ధైర్యం చేయడం లేదని దమ్ముంటే వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాల అభివృద్ధి బిజెపితోనే



సాధ్యమన్నారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్లలో తెలంగాణ అభివృద్ధి కోసం లక్షల కోట్ల నిధులు మంజూరు చేశారని, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో జరుగుతున్నాయని తెలిపారు. నేడు గ్రామాల్లో జరుగుతున్న అనేక అభివృద్ధి పనులు మోడీ ప్రభుత్వం అందిస్తున్న నిధులతోనే కొనసాగుతున్నాయి అన్నారు. అనంతరం కరీంనగర్ పార్లమెంటరీ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ బిజెపి ఆధ్వర్యంలో గెలిచిన ప్రజాప్రతినిధులను గౌరవంగా చూసుకుంటామని, వారికి ఏ ఇబ్బంది కలిగిన పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, కరీంనగర్ పార్లమెంటు పరిధిలో కేంద్రమంత్రి



బండి సంజయ్ కుమార్ అనేక అభివృద్ధి కార్యక్రమాలకు చేపట్టాడని పేర్కొన్నారు.గెలిచిన సర్పంచ్ కొయ్యడ కుమార్ యాదవ్, కొయ్యడ రజిత అశోక్, ఎన్నం మల్లేష్, మోరె స్వరుప రవి, దేవునూరి అంజలి సమ్మయ్య లను వివిధ గ్రామల ఉప సర్పంచులు జంగ జైపాల్, పొన్నం మహేష్, చింతల శ్రీధర్ రెడ్డి, గుర్రం రేణుక శ్రీనివాసులు వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, మండల ఇంచార్జీ గుజ్జ శ్రీనివాస్, నాయకులు దొంగల రాములు, లోకేష్, దాసరపు నరేందర్, రాసమల్ల శ్రీనివాస్, చెర్ల శ్రీనివాస్ లతోపాటు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు, వివిధ మోర్చాల నాయకులు, బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారులకు తగిన న్యాయం జరగాలి

## • టియు జేఏసి రాష్ట్ర అధ్యక్షులు ప్రఫుల్ రామ్ రెడ్డి డిమాండ్ • ఉద్యమకారులను ఫ్రీడమ్ ఫైటర్ గా గుర్తించాలి • జనవరి 4న భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**హన్మకొండ, డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):**హన్మకొండ లోని కాకతీయ హరిత హోటల్ కన్ఫరెన్స్ హల్ లో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ కమిటీ,(టియు జేఏసి) సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి, తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ వరంగల్ జిల్లా నాయకులు పెండ్యాల సుమన్ అధ్యక్షత నిర్వహించగా ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (టీయూ జేఏసీ) రాష్ట్ర అధ్యక్షుడు ప్రఫుల్ రామ్ రెడ్డి, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ,చుంచు రాజేందర్, కేడల ప్రసాద్,జన్ను సాంబయ్య,మహిళా ఉద్యమ నాయకురాళ్ళు కూరపాటి సుశీల, పద్మజ దేవి ఓయూ జేఏసీ నాయకులు కంచర్ల భద్రి విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రఫుల్ రామ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం స్వరాష్ట్రంలో ఉద్యమ కారులకు సామాన్య ప్రజలకు కావాల్సిన సామాజిక తెలంగాణ రాష్ట్ర నిర్మాణం కోసం, ఉద్యమకారులు ఎంతో మంది శారీరకంగా, ఆర్థికంగా ఎంతో నష్ట పోయారు ఇటువంటి పరిస్థితిల్లో చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరినట్టు ప్రజలే ఉద్యమ కారులై పసి పిల్లల నుండి పండు ముసలి వరకు రోడ్డిక్కిన పోరాటం చేసిన




సాదించుకున్న స్వరాష్ట్రంలో పెద్ద నాయకులు, బడా అధికారులు, ఉద్దండి ఆర్థిక బలమైన రాజకీయ నాయకులు చొరబడి రాష్ట్రంపై పడి దోచుకు తింటున్నారని అన్నారు. అనేక మంది ఉద్యమ కారులు కేసుల పాలై జైలు ఉండి నేటి కీ కేసుల వెంట తిరుగుతున్నారు ఆమరణ నిరాహార దీక్ష లు, రిలే నిరాహార దీక్ష లు సంవత్సరాల పాటు కొనసాగించిన ఉద్యమ కారులు ఆరోగ్యం దెబ్బ తిని నేటికీ హాస్పిటల్ ల చుట్టూ తిరిగేవారు ఉన్నారని ఆర్థికంగా ఎంతో కోల్పోయి రోడ్డున పడ్డ ఉద్యమకారుల పట్టించుకునే నాయకులు లేని రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం మారపోతున్న ఈ తరుణంలో సామాన్య ప్రజల అభివృద్ధి కొరకు సామజిక తెలంగాణ కొరకు వేలాది మంది ఉద్యమ కారుల సంక్షేమం కొరకు మరో ఉద్యమం చేయాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. అదేవిధంగా వెంకటనారాయణ మాట్లాడుతూ..రాష్ట్రంలోని ఉద్యమకారుల డిమాండ్స్ నెరవేర్చాలని జనవరి 4న సూర్యాపేట లో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు వేలాది ఉద్యమకారులు నేటికీ హాస్పిటల్స్,జైలు పోలీస్ స్టేషన్ ల చుట్టూ తిరుగుతున్నారు. ఉద్యమ వ్యతిరేకులు పెద్ద పెద్ద పదవులు అనుభవిస్తున్నారని



పేర్కొన్నారు. ఈ సమావేశంలో భాగంగా కేడల ప్రసాద్ మాట్లాడుతూ..తెలంగాణ స్వరాష్టం కోసం నిరంతరం ఉద్యమాలు చేసి, ప్రజలలో చైతన్యం పెంచుతూ అహర్నిశలు శ్రేమించిన ఉద్యమకారులారా స్వ రాష్ట్రం సాధించుకున్నాము కానీ ఇంకా ఆశించిన స్వ రాష్ట్ర ఫలితాలు పేదప్రజలకు, ఉద్యమ కారులకు సామాన్య ప్రజానీకానికి అందడం లేదని అక్షర సత్యమని పేర్కొన్నారు. అనంతరం సుశీల,పద్మజ దేవి ప్రసంగిస్తూ..తెలంగాణ ఉద్యమకారులకు తగిన న్యాయం జరుగుతలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను ఫ్రీడం ఫైటర్స్ గా గుర్తించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలి ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారులు, కవి రచయిత యోచన, బుల్లెట్ వెంకన్న, ఈర్ల సాగర్,గడ్డం శరత్,టీఎంజేఫ్ జిల్లా అధ్యక్షులు సందేల రాజు పెండెల శ్రీనివాస్, వై. రవికుమార్, జూపాక విక్రమ్, జూపాక శ్రీనివాస్, విజయలక్ష్మి, సుధాకర్, రమేష్ చంద్రగిరి శంకర్, సుధాకర్, శరత్ మహిళా ఉద్యమ నాయకురాళ్ళు, తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజా సేవకులుగా పనిచేయండి







## సత్తుపల్లి వేంసూరు సర్పంచ్‌లకు అభినందన సభ

## మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

**సత్తుపల్లి, డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సర్పంచిగా ఎన్నికైన ప్రతి ఒక్కరూ ప్రజా సేవకులుగా పనిచేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శనివారం సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయాన్ని సాధించిన బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్‌లకు అభినందన సభను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో దాదాపు 15 గ్రామపంచాయతీల్లో తక్కువ తేడాతో ఓటమి ఎదురైనప్పటికీ, ప్రత్యర్థులు స్థానిక సంస్థల ఎన్నికలను అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా మార్చారని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే ని పక్కన పెట్టి కొందరు నాయకులు దిగజారుడు రాజకీయాలకు పాల్పడి ఓటర్లను భయపెట్టారని, అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేశారని ఆయన విమర్శించారు.అన్ని అడ్డంకులు ఎదురైనా బీఆర్ఎస్ శ్రేణులు ధైర్యంగా పోరాడి విజయాన్ని సాధించారని సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా 85 పంచాయతీల్లో పోటీ చేసి, 41 పంచాయతీల్లో బీఆర్ఎస్ విజయం సాధించిందని స్పష్టం చేశారు. గెలిచిన కొన్ని రెబల్స్ ను తమవాళ్లుగా చూపించడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు.గ్రామాల్లో జరుగుతున్న ప్రతి విషయం ప్రజలు గమనిస్తున్నారని, ఫ్యాక్షన్ రాజకీయాల మాదిరిగా పాలన సాగుతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇదేనా ప్రజాపాలన అంటూ ప్రశ్నించారు.సర్పంచ్‌లందరూ రాజకీయాలకు అతీతంగా ప్రజల సేవకులుగా పనిచేయాలని సూచించారు. దేశంలోని 20 ఉత్తమ గ్రామపంచాయతీలలో 17 తెలంగాణకు రావడం మన గ్రామపాలన బలాన్ని చాటుతోందని అన్నారు. కానీ, గత రెండేళ్లుగా గ్రామపంచాయతీ వ్యవస్థ కుప్పకూలిపోయిందని, ఆ వ్యవస్థను మళ్లీ బలోపేతం చేయడం మన అందరి బాధ్యతగా పేర్కొన్నారు.ఈ పోరాట స్ఫూర్తితో రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించాలనే పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్, వార్డ్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్‌కి 50 వసంతాలు



**నెక్కొండ డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా సంఘము ఆధ్వర్యంలో జరుగు గోల్డెన్ జూబ్లీ వేడుకలు. కాళోజి కళక్షేత్రం హన్మకొండ లో జరిగిన కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ సర్ గారు మరియు వరంగల్ అధ్యక్షులు లింగమూర్తి సర్ మన సినియర్ ఫోటో గ్రాఫర్ దోనికెన రాజేందర్ గౌడ్ ని శాలువా మెమోంట్ ల తో సన్మానించారు. ఈ కార్యక్రమం లో వరంగల్ కార్య వర్గ సభ్యులు సూర్యం అన్న, సీనీయర్ ఫోటో గ్రాఫర్ పావని వెంకన్న ,నెక్కొండ మండలం అధ్యక్షులు బిర్రు వేణు , ఉపాధ్యక్షులు యాకాబ్రం , కోశాధికారి దేవేందర్ , అశోక్ నాగారం , రాము పాల్గొనడం జరిగింది.

# ఈనెల 23న నల్గొండకు కేటీఆర్



**రామన్నపేట డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈనెల 23వ తేదీ.. నల్లగొండ జిల్లాలో.. గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డు సభ్యులకు... మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ చే.. జరిగే సన్మాన కార్యక్రమానికి.. జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో... స్థల పరిశీలన చేసి, ఏర్పాట్లకు తగు సూచనలు చేసిన.. మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు.. రమావత్ రవీంద్ర కుమార్ , నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, విద్యార్థి నాయకుడు బొమ్మరబోయిన నాగార్జున తదితరులు వెంట ఉన్నారు

# ఆర్థిక సహాయం అందించినమారేపల్లి మల్లారెడ్డిసర్పంచ్ కొమ్మాయిగూడెం

**రామన్నపేట డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):**కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన రేపాక బాలకృష్ణ సతీమణి రేపాక అనుష మరణించిన విషయం తెలుసుకున్న కొమ్మాయి గూడెం సర్పంచ్ మారెపల్లి మల్లారెడ్డి బాలకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల ఆర్థిక సహాయం అందించినారు

# నీటి వనరులు, జలాశయాల సమగ్ర గణన



**హన్మకొండ,డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐదు సంవత్సరాలకు ఒకసారి జరుగు ఏడవ చిన్న నీటి వనరుల గణన మరియు రెండవ జలాశయాల గణన గాను ప్రస్తుత సంవత్సరంలో 2023 -24 సంవత్సరం ప్రతిపాదికగా గణన కొనసాగుతున్నది 1987 -88 సంవత్సరంలో ప్రారంభించబడి నేటికి ఏడవ గణన గా కొనసాగుతున్నది గ్రామ, మండల, జిల్లాల వారీగా ఎన్ని వ్యవసాయ బావులు, ఎన్ని పోరు బావులు, ఉపరితల జలాశయముల వాటి లెక్కింపునకు గణకులుగా సూపర్వైజర్లు గా గ్రామ స్థాయి అధికారులను జిల్లా కలెక్టర్ గణన ఇంచార్జ్ అధికారిగా మండల తహసిల్దార్ ఇంచార్జీ అధికారిగా అధికారాలు కలిగి ఉంటారు. హసన్ పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో అధికారి జిల్లా కన్వీనర్ గా ప్రత్యేకంగా గ్రామంలో క్షేత్రస్థాయిలో ఇవ్వడం జరిగింది. ఇట్టి గణనను ప్రస్తుత మాసం డిసెంబర్ లోగా పూర్తి చేయాలని అదేవిధంగా హన్మకొండ జిల్లా వ్యాప్తంగా ఇట్టి గణన కొనసాగుతున్నందున హనుమకొండ జిల్లా నివేదిక జిల్లాలోని 14 మండలాల నుండి సేకరించి జిల్లా కలెక్టర్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జనవరి 2026 మొదటి వారంలో సమర్పించుటకు మండల స్థాయి అధికారులకు, సూపర్వైజర్ల కు సూచనలు ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఇట్టి గణన కు దేవన్నపేట గ్రామాన్ని సందర్శించిన అధికారులు బి. సత్యనారాయణ రెడ్డిముఖ్య ప్రణాళిక అధికారిబి. రమేష్ చందర్ డివిజనల్ గణాంక అధికారి హనుమకొండ, ఎల్. వీరేశం ఉప గణాంక అధికారి పరకాల, పి. రోజా మండల సహాయ గణాంక అధికారి హసన్ పర్తి, జె. హనుమంతు గ్రామ జలాశయాల గణన అధికారి మరియు రైతులు ఇతరులు భాగస్వాములు అయినారు.

# పది రోజుల్లో అక్రిడిటేషన్లు
















**కొత్త సంవత్సరం ఇంటి జాగలపై తీపి కబురు**

**టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**జర్నలిస్టులకు మాది అనుకూల ప్రభుత్వం : ఎమ్మెల్యే మట్టా రాగమయి**

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక, అధ్యక్ష, కార్యదర్శులుగా ఖదీర్, శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా సాగర్ దువ్వ**

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జర్నలిస్టుల అక్రిడిటేషన్ ప్రక్రియ మరో పదిరోజుల్లో ప్రారంభిస్తామని రెవెన్యూ, హౌసింగ్, ఐఅండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం చివరికి అక్రిడిటేషన్ల ప్రక్రియ, వచ్చే ఏడాది జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కేటాయింపుపై తీపి కబురు చెబుతామని స్పష్టం చేశారు. ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్లో శనివారం నిర్వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా మహాసభలను ఉద్దేశించి ఆయన ఫోన్ లో మాట్లాడారు. మహాసభలకు హాజరయ్యేందుకు బయలుదేరిన మంత్రికి సీఎం కార్యాలయం నుంచి ఆకస్మిక పిలుపు రావడంతో హైదరాబాద్ వెళ్లారు. అనివార్య కారణాలవల్ల రాలేక పోతున్నందుకు మన్నించాలని జర్నలిస్టులను కోరిన మంత్రి..తన సందేశాన్ని ఫోన్ ద్వారా వినిపించారు. అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న అక్రిడిటేషన్ల ప్రక్రియ తుది దశకు చేరుకుందని, వచ్చే పదిరోజుల్లో దీనికి సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేస్తామన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. అందువల్ల ప్రత్యామ్నాయ పద్ధతుల్లో ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కొత్త సంవత్సరం ఆరంభంలో ఇండ్ల స్థలాల విషయమై తీపికబురు అందిస్తామని చెప్పారు. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించుకోవడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకత్వానికి అభినందనలు తెలిపారు. **జర్నలిస్టులకు అనుకూలంగా ఉంటాం: సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి** కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు అనుకూలంగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. తన నియోజకవర్గంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలతో పాటు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా తాను ముందుండి పరిష్కరిస్తానని తెలిపారు. **జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ నాయకుడు, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి కృషితో జర్నలిస్టులకు మంచిరోజులు రానున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజానికి జర్నలిస్టులు చేసే సేవ మహోన్నతమైనదని, తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి ప్రదీప్ అన్నారు. పత్రికలు, చానళ్లు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని, ఎవరి ప్రలోభాలకు లొంగకుండా ఉండాలని డాక్టర్ యలమంచలి రవీంద్రనాథ్ సూచించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టులు సమస్యల వెలికితీయడంలో ముందున్నారని కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్ అన్నారు. **భారీ బైక్ ర్యాలీ..** టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాసభల సందర్భంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సంఘం లోగోతో కూడిన జెండాలను చేతబట్టి, డప్పులదరువులో అమరవీరుల స్థూపం వద్ద ఈ ర్యాలీని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య జెండా ఊపి ప్రారంభించారు. పాత బస్టాండ్, వైరా రోడ్, అంబేద్కర్ సెంటర్ మీదుగా ఇల్లెందు రోడ్ నుంచి శ్రీశ్రీ సర్కిల్ మీదుగా ఎస్ఆర్ కన్వెన్షన్ సెంటర్ కు చేరుకుంది. ఈ సందర్భంగా మార్గమధ్యలో అంబేద్కర్, శ్రీశ్రీ విగ్రహాలకు యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు నివాళులర్పించారు. ఈ మహాసభలో టీడబ్ల్యూజేఎఫ్ కార్యదర్శి ఈ చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ రాజశేఖర్, బుడిగె రఘు యూనియన్ జిల్లా నాయకులు పాల్గొన్నారు. **జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఖదీర్, శ్రీనివాసరెడ్డి** ఈ మహాసభల్లో భాగంగా టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా సయ్యద్ ఖదీర్, కార్యదర్శిగా కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, కోశాధికారిగా తేనె వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ గా సాగర్ దువ్వ, సహాయ కార్యదర్శులుగా జక్కంపుడి కృష్ణ, కూరాకుల గోపి, నాగుల్ మీరా, ఈసీ మెంబర్లుగా కొత్త యాకేష్, నూకల రామచంద్రమూర్తి, అయ్యప్ప, అంజయ్య, జీ వెంకటేశ్వర్లు, ఎస్కే జానీపాషా, మేడా సంపత్, చల్లా నర్సింహారెడ్డి, కే సుధాకర్, సయ్యద్ అంజాద్, మోహన్ రావు, బీ వెంకటేశ్వర్లు, అచ్చిరెడ్డి, నాగిరెడ్డి, మేకల రమేశ్, కరుణాకర్ రెడ్డి, చంద్రశేఖర్ ఉన్నారు. స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా బాలకృష్ణ, నాగేందర్ రెడ్డి, మధుశ్రీ ఎన్నికయ్యారు. తెలంగాణ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా, అధ్యక్ష కార్యదర్శులుగా ఆవుల శ్రీనివాస్, రవికిరణ్ కెమెరామెన్ విభాగం అధ్యక్షునిగా ఫయాజ్, కార్యదర్శిగా గణేష్ ఖమ్మం నగర అధ్యక్ష, కార్యదర్శులుగా తురుగ రామచంద్రమూర్తి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ గా వీసారపు అంజయ్య, భారతి జాయింట్ సెక్రటరీగా రామకృష్ణ నాయక్, ఈసీ మెంబర్లుగా శివారెడ్డి ఎన్నికయ్యారు. నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా పల్లా కొండల్ రావు, కందికొండ శ్రీనివాస్, బోయినపల్లి అంజయ్య, ఎన్నికయ్యారు.

---

# జర్నలిస్టుల హక్కులు - భద్రతే టిడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం

- ప్రెస్‌క్లబ్ నుంచే సభ్యత్వ కార్యక్రమానికి శ్రీకారం







**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, జీవన భద్రత, గౌరవాన్ని లక్ష్యంగా పెట్టుకుని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843) ఆధ్వర్యంలో ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు స్వచ్ఛందంగా తరలివచ్చి సంఘంలో చేరారు. ఈ సందర్భంగా టి. సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ కేవలం యూనియన్ మాత్రమే కాదని, ఇది జర్నలిస్టుల కుటుంబమని అన్నారు. వృత్తిలో ఎదురయ్యే ఒత్తిళ్లు, అవమానాలు, అనిశ్చితి పరిస్థితుల్లో జర్నలిస్టులకు అండగా నిలవడమే సంఘ ధ్యేయమని స్పష్టం చేశారు. ఇక్కడ వ్యక్తిగత ద్వేషాలు, రాజకీయ రంగులు లేవని, జర్నలిస్టుల సమస్యలే కేంద్రబిందువని పేర్కొన్నారు. ఇతర యూనియన్లలో ఉన్న జర్నలిస్టులకు భరోసా ఇస్తూ, ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. రాబోయే రోజుల్లో అక్రిడిటేషన్, సంక్షేమ పథకాలు, జీవన భద్రత వంటి అంశాలపై నిర్మాణాత్మక ఉద్యమాలు, శాంతియుత పోరాటాలు చేపట్టేందుకు అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్, కందరబోయిన నాగకృష్ణ, అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కుంభం రవికుమార్, ఈ. వెంకటరావు, ఎన్. స్వాతి, రాంబాబు, శిల్ప, శ్రీనివాసరావు, నక్క లక్ష్మయ్య, రామకృష్ణ, డి. రాంచందర్, బొల్లి రమేష్, పి. సంతోష్ కుమార్, గంటెల కుమార్, ఏ. వెంకట నరసింహారెడ్డి, గౌరవరపు జగదీష్, కొప్పు రావూరి రఘువీర్, కుక్కల నాగభూషణం, పర్సా వెంకట్ గౌడ్, దోర్నాల బాబు, షేక్ సిరాజుద్దీన్, ఇమ్మానుయేల్, ఎస్.కె. సొందు మియా, ఏ. మధు, కొండా శ్రీనివాస్, కరాటే వేణు తదితరులు పాల్గొని టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) కు సంఘీభావం ప్రకటించారు.

---

# ఐకమత్యంతో పనిచేసి సమస్యలను పరిష్కరించుకోవాలి











**టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఇట్టే కిరణ్ రెడ్డి**

**టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం ఏకగ్రీవం**

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఐకమత్యంతో పనిచేసి సమస్యలను పరిష్కరించుకోవాలని టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఇట్టే కిరణ్ రెడ్డి లు అన్నారు. ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ నందు శనివారం ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఖమ్మం జిల్లాలోని డైరెక్టర్ ఆఫ్ హెల్త్, వైద్య విధాన పరిషత్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో పనిచేస్తున్న సభ్యులు పాల్గొన్నారు. సింగిల్ సెట్ నామినేషన్ రావటంతో ఏకగ్రీవంగా టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికైనట్టు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన టీఎన్జీవోస్ యూనియన్ కోశాధికారి వల్లపు వెంకన్న ప్రకటించారు. ఎన్నిక అనంతరం జరిగిన కార్యక్రమానికి టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికలు ఏకగ్రీవం కావడం సంతోషంగా ఉందని, అందరూ ఐక్యంగా ఉంటూ సభ్యుల సమస్యల పట్ల స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు ఉన్న వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులకు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఇట్టే కిరణ్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అధిక సంఖ్యలో కేడర్లు, మహిళా ఉద్యోగులు ఉన్న అధిక సంఖ్యలో ఉద్యోగులను కలిగిన వైద్య ఆరోగ్యశాఖలో సమస్యలు కూడా ఎక్కువగా ఉన్నాయని ఆ సమస్యల పరిష్కారానికి టిఎన్జిఓస్ యూనియన్ ద్వారా కృషి చేస్తామని తెలియజేశారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు మెడికల్ డిపార్ట్మెంట్ కి చెందిన వారు ఉండటం, డిపార్ట్మెంట్లోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందు ఉండే జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావుకు అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అసోసియేటెడ్ ప్రెసిడెంట్ కొమరగిరి దుర్గాప్రసాద్, టీఎన్జీవోస్ సెంట్రల్ కార్యదర్శి జెడ్.ఎస్. జైపాల్, టిఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్లు యర్రా రమేష్, లలిత కుమారి, సహాయ కార్యదర్శి తాళ్లూరి శ్రీకాంత్, భూసా చంద్ర శేఖర్, రాధికా రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధా కృష్ణ, మహిళా విభాగం కన్వీనర్ బి.వి సుబ్బమ్మ, టిఎన్జీవోస్ నగర శాఖ అధ్యక్షులు ప్రభాకర చారి, వివిధ యూనిట్స్ అధ్యక్ష కార్యదర్శులు పెద్ద పుల్లయ్య, జాబిశెట్టి శ్రీనివాసరావు, గుర్రం శ్రీనివాసరావు, అనంత రాములు, నెల్లూరి రవి, ముఖీద్ టీఎన్జీవోస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. నూతన టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం, ఖమ్మం జిల్లా బాధ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఎన్నికైన అభ్యర్థులుకూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న సిహెచ్. సైదులును అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ ఆఫీసర్ గా పని చేస్తున్న ఎన్. లావణ్య కార్యదర్శి గా, అసోసియేట్ అధ్యక్షులు వై. విజయశ్రీఉపాధ్యక్షుడు-1 జి. లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యక్షుడు-2 బి. వీరన్న, ఉపాధ్యక్షురాలుగా ఎన్. ఉమ, సంయుక్త కార్యదర్శి-1, జి. కృష్ణ, సంయుక్త కార్యదర్శి-2గా టి. సాయికృష్ణ, సంయుక్త కార్యదర్శిగా డి. పద్మా, కార్యాలయ కార్యదర్శిగా ఎ. సుజాత, క్రీడా కార్యదర్శిగా ఎం. పద్మ,కోశాధికారిగా పిరంగి శ్రీను 1,ప్రచార కార్యదర్శి 2 గా బి. మంగీలాల్,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కె. నాగేశ్వరావు ఈ.సి సభ్యుడు-1 ఎం. శివ ఈ.సి సభ్యుడు-2 డి. దుర్గా ప్రసాద్, ఈ.సి సభ్యురాలు-3 బి. జయశ్రీ, ఈ.సి సభ్యురాలుగా ఎస్ శ్యామలఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# వెన్నులో వణుకు పుట్టించేలా ఈషా

## 25న వస్తోన్న థ్రిల్లర్

త్రిగుణ్, హెబ్బాపటేల్ కీలక పాత్రల్లో రానున్న హారర్ థిల్లర్ 'ఈషా'. శ్రీనివాస్ మన్నె దర్శకుడు. ఆ హారర్ థ్రిల్లర్ డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో విడుదలకు మందు ఆసక్తికరమైన వీడియోను టీమ్ పంచుకుంది. ఆత్మ అంటే అదేనేమో అంటూ హీరోయిన్ చెప్పే డైలాగు భయపెట్టేలా ఉంది. ఇటీవల 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' వంటి వరుస కల్ట్ హిట్స్ అందించిన సక్సెస్‌ఫుల్ జోడీ బన్నీ వాస్, వంశీ నందిపాటి. కలిసి ఇప్పుడు ప్రేక్షకులకు ఒక క్రేజీ హారర్ అనుభూతిని పంచడానికి సిద్ధమయ్యారు. వీరి సరికొత్త హారర్ థ్రిల్లర్ 'ఈషా' డిసెంబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ చిత్రం గురించి మేకర్స్ తాజాగా 'వార్నింగ్ వీడియో' పేరిట ఒక ఆసక్తికరమైన వీడియోను విడుదల చేశారు. సాధారణంగా హారర్ సినిమాలకు ట్రైలర్లు రావడం సహజం, కానీ ఇలా ప్రత్యేకంగా హెచ్చరిక వీడియో రావడం హారర్ జానర్‌లోనే ఇదే తొలిసారి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఆత్మలు, దెయ్యాలు లేవని బలంగా నమ్మే కొందరు స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలోని మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎండగట్టాలని వారు భావిస్తారు. ఈ క్రమంలో వారికి పృథ్వీరాజ్ (బబ్లూ) నుంచి ఒక సవాలు ఎదురవుతుంది. 'ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..?' అంటూ ఆయన




విసిరే ఛాలెంజ్‌తో ఈ స్నేహితుల బృందం ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడుతుంది. మనుషుల్లాగే కొన్ని స్థలాలు కూడా పుట్టుకతోనే శాపగ్రస్తమై ఉంటాయి.. కాలక్రమేణా అవి ఆత్మలకు నిలయాలుగా మారుతాయని దర్శకుడు శ్రీనివాస్ మన్నె ఇచ్చిన వార్నింగ్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది. ట్రైలర్ మరియు ఈ వార్నింగ్ వీడియోలో కనిపించిన విజువల్స్ భయానకంగా ఉన్నాయి. ముఖ్యంగా పాడుబడిన బంగ్లా, క్షుద్ర పూజల సెటప్, బ్లూ అండ్ డార్క్ థీమ్ విజువల్స్ వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి.సంతోష్ లైటింగ్, ధృవన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాలోని భయాన్ని రెట్టింపు చేస్తున్నాయి. ఈ చిత్రంలో ఉండే సడన్ ట్విస్ట్‌లు చూసి భయపడే అవకాశం ఉన్నందున, గుండె బలహీనంగా ఉన్నవారు ఈ సినిమా చూడకూడదని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇందులో త్రిగుణ్, అఖిల్ రాజ్ హీరోలుగా నటించగా, హెబ్బా పటేల్ హీరోయిన్‌గా నటించింది. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. డిసెంబర్ 25న విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రకంపనలు సృష్టిస్తుందో చూడాలి.

# మళయాల దర్శకుడు, నటుడు శ్రీనివాసన్ కన్నుమూత



మలయాళ చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ సీనియర్ నటుడు, దర్శకుడు, స్క్రీన్ ప్లే రచయిత శ్రీనివాసన్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. నటుడిగా, దర్శకుడిగా, కథా రచయితగా ఐదు దశాబ్దాల పాటు కేరళ చిత్ర పరిశ్రమకు ఆయన సేవలు అందించాడు. 'వడక్కునోక్కియంత్రం', 'చింతవిశిష్టాయ శ్యామల' వంటి చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించడమే కాకుండా రాష్ట్ర, జాతీయ అవార్డులను కూడా అందుకున్నారు. శ్రీనివాసన్ ఇద్దరు కుమారులు వినీత్ శ్రీనివాసన్, ధ్యాన్ శ్రీనివాసన్ కూడా మలయాళ చిత్ర పరిశ్రమలో నటులుగా, దర్శకులుగా రాణిస్తున్నారు. శ్రీనివాసన్ మృతి పట్ల కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, నటులు మోహన్ లాల్, మమ్ముట్టి సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# సామాజిక సందేశంతో వస్తోన్న దండోరా

గ్రామీణ నేపథ్యంలో సాగే సందేశాత్మక చిత్రాలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడతారన్న విషయం తెలిసిందే. తాజాగా అదే కోవలో తెలంగాణ సంస్కృతి, సామాజిక అంశాల కలబోతగా వస్తున్న చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో విడుదల చేస్తుండటం సినిమాపై మరింత అంచనాలను పెంచింది. విదేశాల్లో కూడా ఈ సినిమా భారీ ఎత్తున విడుదల కానుంది. సుమారు 200కు పైగా థియేటర్లలో ప్రదర్శితం కాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి, ఈ నెల 23నే అక్కడ ప్రీమియర్స్ పడనున్నాయి. అయితే ఈ




సినిమా విడుదలకు ఇంకా వారం కూడా లేకపోవడంతో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.గ్రామాల్లో ఇంకా కులం అడ్డుగోడలు తొలగిపోలేదని ఈ ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. ప్రారంభంలోనే ఊరి బయట శవాన్ని మోసుకెళ్తున్న దృశ్యాలు, 'మన చావు పుట్టుకలన్నీ ఈ ఊరి బయట రాసిండ్రా ఆ దేవుడు..' అనే డైలాగ్ ఈ సినిమాలో ఉన్న సామాజిక కోణాన్ని ఎత్తి చూపుతోంది. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మానికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందుమాధవి, రాధ్య, అదితి భావరాజు వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. మార్క్ కె. రాబిన్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. తెలంగాణ మట్టి వాసనతో కూడిన కథలను ఇష్టపడే వారికి 'దండోరా' ఒక మంచి అనుభూతిని ఇస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

-------------



# బిర్యానీ పాత్రలో సంపూర్ణేశ్ బాబు

నేచురల్ స్టార్ నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'ది ప్యారడైజ్' నుంచి ఒక షాకింగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో 'బర్నింగ్ స్టార్' సంపూర్ణేష్ బాబును ఒక సరికొత్త ఊర మాస్ అవతారంలో శ్రీకాంత్ ఓదెల చూపించబోతున్నాడు. ఎప్పుడూ తనదైన కామెడీతో నవ్వించే సంపూర్ణేష్ బాబును దర్శకుడు శ్రీకాంత్ ఓదెల పూర్తిగా మార్చేశాడు. 'ది ప్యారడైజ్' చిత్రంలో సంపూ 'బిర్యానీ' అనే మాస్ పాత్రను పోషిస్తున్నారు. శుక్రవారం విడుదలైన ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పోస్టర్‌లో సంపూర్ణేష్ బాబు ఒంటి నిండా రక్తపు మరకలతో, భుజాన గొడ్డలి వేసుకుని, బీడీ తాగుతూ చాలా సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఆయన కళ్లలో కనిపిస్తున్న క్రూరత్వం చూస్తుంటే, ఇందులో ఆయన కేవలం కామెడీకి పరిమితం కాకుండా ఒక పవర్‌ఫుల్ పాత్ర చేస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ చిత్రంలో హీరో నాని (జడల్) కి అత్యంత సన్నిహితుడైన స్నేహితుడిగా, ప్రాణమిచ్చే నమ్మకస్థుడిగా 'బిర్యానీ' పాత్ర ఉండబోతోంది. ఈ పాత్ర కోసం సంపూర్ణేష్ బాబు చాలా బరువు తగ్గి, తన బాడీ లాంగ్వేజ్‌ను కూడా పూర్తిగా మార్చుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది.

ర్శకుడు శ్రీకాంత్ ఓదెల తన సినిమాల్లో పాత్రలను చాలా సహజంగా, గంభీరంగా చూపిస్తారు. 'దసరా'లో కమెడియన్లను కూడా సీరియస్ పాత్రల్లో చూపించినట్లుగానే, ఇప్పుడు సంపూ లోని యాక్షన్ యాంగిల్‌ను బయటకు తీయబోతున్నారు. 'హైదరాబాద్ నేపథ్యంలో సాగే కథలో 'బిర్యానీ' లేకుండా ఉండదు' అంటూ ఈ పాత్రను ఇంట్రడ్యూస్ చేసిన తీరు వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో నానితో పాటు, మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. ఈ సినిమా 2026 మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో (తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్) గ్రాండ్‌గా విడుదల కానుంది.

----------

# నెట్‌ఫ్లిక్స్‌లోకి వస్తోన్న ఆంధ్రా కింగ్ తాలూకా

రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'.. తెలుగు సినీ అభిమాని కథగా నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమా విడుదలై నెల కూడా తిరక్కుండానే ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో డిసెంబర్ 25 నుంచి తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. విషయాన్ని తెలుపుతూ నెట్‌ఫ్లిక్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. మహేశ్‌బాబు.పి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కన్నడ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. సూర్య(ఉపేంద్ర) పేరుమోసిన సూపర్‌స్టార్. అశేషమైన అభిమానుల అతని సొంతం. అయితే.. తనకు బ్యాడ్ పిరియడ్ నడుస్తూ ఉంటుంది. విడుదలైన సినిమాలన్నీ ఎ÷-లాపులవుతుంటాయి. ఈ క్రమంలో సూర్య వందవ చిత్రం షూటింగ్ మధ్యలోనే ఆగిపోతుంది. చిత్రాన్ని నిర్మించలేనని నిర్మాత చేతులెత్తేస్తాడు. ఓ మూడు కోట్లు ఉంటే సినిమా పూర్తవుతుంది. ఆ మూడు కోట్ల కోసం సూర్య ప్రయత్నాలు మొదలుపెడతాడు. ఈ క్రమంలో ఓ నిర్మాతను డబ్బు అడుగుతాడు. అతను తన కొడుకు హీరోగా పరిచయం అవుతున్న సినిమాలో తండ్రి పాత్ర వేస్తే డబ్బు సర్దుతానంటాడు. ఎన్ని




ప్రయత్నాలు చేసినా డబ్బు సమకూరకపోవడంతో చివరికి ఆ నిర్మాత పెట్టిన షరతుకి ఓకే చెప్పాలనుకుంటాడు. తన నిర్ణయాన్ని ఆ నిర్మాతకు చెప్పేలోపే సూర్య అకౌంట్‌లో మూడు కోట్లు పడతాయి. ఆ డబ్బు ఎవరు వేశారో సూర్యకు అర్థం కాదు. రాజమండ్రి దగ్గర్లోని ఓ ప్లలెటూరి కుర్రాడు ఆ మూడు కోట్లు వేశాడని తెలిసి సూర్య షాక్ అవుతాడు. అతను తన అభిమాని తెలుసుకున్న సూర్య.. అతన్ని కలవాలని బయలు దేరతాడు? మరి సూర్య అభిమానిని కలిశాడా? ఓ ప్లలెటూరి కుర్రాడికి ఈ మూడు కోట్లు ఎలా వచ్చాయి? అసలు ఆ కుర్రాడెవరు? అతని కథేంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే అసలు కథ.

# పవన్‌తో నటించడం ఒక గౌరవం: రాశీ ఖన్నా

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా, దర్శకుడు హరీశ్ శంకర్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న నటి రాశీ ఖన్నా, తాజాగా షూటింగ్ సెట్స్ నుంచి కొన్ని ఆసక్తికరమైన బీటీఎస్ (బిహైండ్ ది సీన్స్) వీడియోలను అభిమానులతో పంచుకున్నారు.తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఈ వీడియోలను షేర్ చేసిన రాశీ ఖన్నా, "యాక్షన్ మరియు కట్ మధ్య నిశ్శబ్దం ఉంటుంది. కొన్నిసార్లు నవ్వులు కూడా ఉంటాయి" అంటూ దర్శకుడు హరీశ్ శంకర్‌ను ట్యాగ్ చేశారు. ఈ వీడియోలను చూస్తే, ఆమె షూటింగ్‌ను ఎంతో ఆస్వాదిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.గతంలో కూడా పవన్ కల్యాణ్‌తో కలిసి పనిచేయడం ఒక గౌరవంగా భావిస్తున్నానని రాశీ పేర్కొన్న విషయం తెలిసిందే. ఆయనతో దిగిన ఒక సెల్ఫీనీ పంచుకుంటూ, ఈ సినిమా తనకు ఎప్పటికీ గుర్తుండిపోయే మధుర జ్ఞాపకం అని ఆమె తెలిపారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంలో రాశీ 'శ్లోక' అనే ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం గతంలో ప్రకటించింది.మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల మరో కథానాయికగా నటిస్తోంది. వీరితో పాటు పార్తిబన్, కేఎస్ రవికుమార్, రాంకీ, నవాబ్ షా, గౌతమి వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో హరీశ్ శంకర్‌తో 'హైపర్', 'బెంగాల్ టైగర్' వంటి చిత్రాల్లో పనిచేసిన రాశీకి, పవన్ కల్యాణ్‌తో ఇది మొదటి సినిమా కావడంతో ప్రాజెక్ట్‌పై అంచనాలు నెలకొన్నాయి.

